అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల మనోహర్‌పై చంద్రబాబు ప్రశంసలు




# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ డిటర్ : మహేష్ యాదవ్: వెల - 2 సంపుటి : 13 - సంచిక 186 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ గురువారం 21 - 11 - 2024 పేజీలు : 8




## బెల్టు షాపు పెడితే..
# బెల్టు తీస్తా : సీఎం

ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానన్న చంద్రబాబు

వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని విమర్శ

రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని వ్యాఖ్య


వివరాలు 2లో



# ఎన్డీఏకే జైకొట్టిన ఎగ్జిట్ పోల్స్

దేశం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తున్న మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీయే కూటమే విజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. మహారాష్ట్రతో పాటు ఝార?ండ్ లోనూ బీజేపీ మిత్రపక్షాలే జెండా ఎగురవేస్తాయని సర్వే సంస్థలన్నీ అటువైపే మొగ్గు చూపాయి. మహారాష్ట్రలో మహాయుతికే ప్రజలు పట్టం కడతారని మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ అంచనా లవేయగా.. ఝార?ండ్ ప్రజలు ఎన్డీయే జట్టుకే జై కొడుతున్నట్లు చెబుతున్నాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ బీజేపీ దాని మిత్రపక్షాల్లో జోష్ నింపగా.. ఇవన్నీ తప్పుడు అంచనాలు అంటూ ఎగ్జిట్ పోల్స్ చర్చలను కాంగ్రెస్ నేతలు బాయ్ కాట్ చేశారు.







### మ్మెల్యేలను గెలిపించుకోలేని జగన్..
## ప్రతిపక్ష హెూదా అడగడం సిగ్గుచేటు

అసెంబ్లీకి వెళ్లని జగన్ కు ఎమ్మెల్యే పదవి ఎందుకని ప్రశ్నించిన షర్మిల

కడప్ స్టీల్ ప్లాంట్ కు జగన్, అవినాశ్ ఏం చేశారని ప్రశ్న

స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమయిందని వ్యాఖ్య

తన అన్న, వైసీపీ అధినేత జగన్ పై ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష హెూదాకు అవసరమైనంత మంది ఎమ్మెల్యేలను కూడా గెలిపించుకోలేని జగన్... ప్రతిపక్ష హెూదా అడగడం సిగ్గుచేటని అన్నారు. అసెంబ్లీకి వెళ్లని జగన్ కు ఎమ్మెల్యే పదవి ఎందుకని ప్రశ్నించారు.

-మిగతా 2లో




## చంద్రబాబులో ఎప్పటికీ మార్పురాదు:జగన్



చంద్రబాబు అబద్ధాల మీద అబద్ధాలు చెబుతున్నారని మండిపాటు

అప్పుల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

మేం చేసిన పనులు చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటున్నాడని ఆరోపణ

2లో

## భూదాన్ భూముల చెర !

నారాయణపూర్ శివారులోని భూదాన్ భూమిలో ఏర్పాటు చేసిన స్టీల్ ఫ్యాక్టరీ

-పరిగి మండలంలో 32 ఎకరాలు స్వాహా

-మాయమాటలతో మోసపోయిన లబ్ధిదారులు

-పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న బడాబాబులు

-న్యాయం కోసం ఏళ్లుగా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు

-ఈ భూముల విలువ రూ.80 కోట్లపై మాటే



భూమి లేని నిరుపేదలకు దక్కాల్సిన భూదాన్ భూములు బడాబాబుల చేతుల్లో బందీ అయ్యాయి. కోట్లు విలువ చేసే భూములను భూబకాసురులు అనుభవిస్తున్నారు. రికార్డులు తారుమారు చేసి ఒకరి నుంచి మరొకరికి పట్టాలు మార్చి ఏమార్చారు. అసైన్‌మెంట్ భూములను వారసత్వంగా అనుభవించవచ్చు. కానీ, అమ్మడానికి వీలు లేదు. అయితే ఇక్కడ నిబంధనలు విరుద్ధంగా బడాబాబుల ఆధీనంలోకి వెళ్లాయి. రికార్డులను చెరిపి ఒకరి, ఇద్దరి పేర్లపై మార్పిడి చేసి బడాబాబులు దక్కించుకున్నారు. పరిగి మండలం నారాయణ పూర్ గ్రామంలో పేదలకు దక్కాల్సిన 32.32 ఎకరాల భూములను మాయ చేసి దక్కించుకున్నారు. దర్జాగా పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని లాభాలు గడిస్తున్నారు. మోసపోయామని తెలుసుకున్న బాధిత రైతులు అధికారుల చుట్టూ తిరుగుతున్నా లాభం లేకుండా పోయింది.

2లో

## తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా ఉండటానికి చంద్రబాబే కారణం: పవన్ కల్యాణ్

2లో

వైసీపీ ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేసిందని ఆగ్రహం

వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్న పవన్ కల్యాణ్

మంచి నీటి సమస్యను తీర్చే బాధ్యత తనదేనని హామీ





## పదేళ్లు ఏం వెలగబెట్టారని మమ్మల్ని దిగిపొమ్మంటున్నారు..

-మిగతా 2లో

కేసీఆర్ వేములవాడ రాజన్నను మోసం చేశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రజా సంకల్ప యాత్రలో వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. " ఇందిరమ్మ రాజ్యంలో వేములవాడను అభివృద్ధి చేసుకుంటున్నాం. మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యలను పరిష్కరిస్తామని ఆనాడే మాట ఇచ్చాం. త్వరలోనే పరిష్కరిస్తాం. కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. కాంగ్రెస్ హయాంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పూర్తవుతాయని ఆనాడే చెప్పా. ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. నవంబర్ 30లోగా జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష చేస్తారు.

### గొడవ అదానీతో కాదు.. వైసీపీ వాళ్లతో: ఆదినారాయణరెడ్డి



అదానీ పేరుతో వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆదినారాయణరెడ్డి

జమ్మలమడుగుకు అదానీ సంస్థను ఆహ్వానిస్తున్నామని వ్యాఖ్య

వైసీపీ వాళ్ల జోక్యాన్ని సహించబోమని స్పష్టీకరణ

### బుడమేరుకు వరదలపై మంత్రి రామానాయుడు కీలక వ్యాఖ్యలు




బుడమేరు డైవర్షన్ కెనాల్‌ను పూర్తి చేయడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ

15 వేల క్యూసెక్కుల నీరు ఒకేసారి రావడంతో గండ్లు పడ్డాయని వెల్లడి

మరోసారి వరదలు రాకుండా ఆపరేషన్ బుడమేరు చేపడతామన్న మంత్రి

### ఢిల్లీ హైకోర్టులో కాంగ్రెస్ నేత చిదంబరంకు భారీ ఊరట




ఎయిర్సెల్-మాక్సిస్ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న చిదంబరం

ఆయనపై విచారణకు గతంలో, ట్రయల్ కోర్టు అనుమతి

తాజాగా, ట్రయల్ కోర్టు ఉత్తర్వులను నిలిపివేసిన ఢిల్లీ హైకోర్టు

# బెల్టు షాపు పెడితే.. బెల్టు తీస్తా:

మద్యం అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం వైన్ షాపుల ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని చెప్పారు. ఎవరైనా బెల్టు షాపులు పెడితే... వారి బెల్టు తీస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. బెల్టు షాపులు లేకుండా స్థానిక ఎమ్మెల్యేలు చూసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానని హెచ్చరించారు. అమ్మాయిలు, మహిళలపై సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే అదే వారికి ఆఖరి రోజు అన్నారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

నాలుగు దశాబ్దాలుగా ప్రజలు తనను ఆదరించారని... ఎక్కువసార్లు ప్రజలు తనను సీఎం చేశారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని... జైలుకు కూడా పంపించారని అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా తాను ప్రజల కోసమే పని చేశానని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని అన్నారు. కీలక సమయంలో ప్రజలు తమకు ఘన విజయం అందించారని చెప్పారు. కేంద్రం అన్ని విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని అన్నారు.

అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ. 4 వేలకు పెంచామని చంద్రబాబు చెప్పారు. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. అప్పులను లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని చెప్పారు. పేదలకు పక్కా ఇళ్లను నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందని అన్నారు.

# చంద్రబాబులో ఎప్పటికీ మార్పురాదు: జగన్

చంద్రబాబు అబద్ధాల మీద అబద్ధాలు చెబుతున్నారని... ఆయనలో ఎప్పటికీ మార్పు రాదని మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు అబద్ధాలనే నిజాలుగా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. హామీలు అమలు చేయలేకనే చంద్రబాబు బడ్జెట్‌ను ఆలస్యం చేశారని విమర్శించారు. బడ్జెట్‌ను ప్రవేశపెడితే రాష్ట్రానికి ఉన్న అప్పులను చూపించవలసి ఉంటుందన్నారు.

అప్పుల విషయంలో చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయనకు ఎల్లో మీడియా తోడైందని మండిపడ్డారు. కాగ్ రిపోర్ట్‌పై కూడా చంద్రబాబు తప్పుడు ప్రచారం చేశారన్నారు. చంద్రబాబును బొంకుల బాబు అని ఎందుకు అనకూడదని ఎద్దేవా చేశారు. గతంలో చంద్రబాబు దిగిపోయే నాటికే పరిమితికి మించి అప్పులు చేశారని, ఆరోగ్యశ్రీ సహా వివిధ బకాయిలు ఉన్నాయని తెలిపారు. చంద్రబాబు హయాంలో 19 శాతం అప్పులు పెరిగితే, తమ హయాంలో 15 శాతం మాత్రమే పెరిగాయన్నారు.

వైసీపీ అధికంగా అప్పులు చేసిందని చంద్రబాబు చెబుతున్నారని, కానీ ఇందులో రెండేళ్లు కరోనా కాలం ఉందని గుర్తు చేశారు. చంద్రబాబు ఏం చెప్పినా వక్రీకరనే ఉంటుందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని తాము రూ.25 లక్షలకు పెంచామన్నారు. తమ హయాంలో చేసిన పనులను కూడా చంద్రబాబు టీడీపీ హయాంలో చేసినట్లుగా చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ కింద తాము ఖర్చు చేసిన రూ.3,762 కోట్లను తమ హయాంలో ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం కింద ఖర్చు చేసినట్లు చూపించుకున్నారని ఆరోపించారు.

### మ్మెల్యేలను గెలిపించుకోలేని జగన్..

# ప్రతిపక్ష హోదా అడగడం సిగ్గుచేటు

కడప స్టీల్ ప్లాంట్ కోసం జగన్, కడప వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. ఇలాంటి నాయకులను ఎన్నుకునే ముందు ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. కడపలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

కడప స్టీల్ ప్లాంట్ కేవలం శంకుస్థాపనలకే పరిమితమయిందని షర్మిల అన్నారు. పేదల కోసం, కడప ప్రాంతం అభివృద్ధి కోసం వైఎస్సార్ దీన్ని తీసుకొచ్చారని చెప్పారు. ఈ ప్లాంట్ ద్వారా 25 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉపాధి కల్పించే అవకాశం ఉందని అన్నారు. వైఎస్ చనిపోయిన తర్వాత వచ్చిన నాయకులందరూ కడప స్టీల్ ప్లాంట్ ఊసే లేకుండా చేశారని విమర్శించారు.

2019లో అధికారంలోకి వచ్చిన జగన్ కూడా కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని విస్మరించారని షర్మిల దుయ్యబట్టారు. మూడేళ్లలో స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టి తన చిత్తశుద్ధిని నిరూపించుకుంటానని ఆస్కార్ లెవెల్లో జగన్ డైలాగులు చెప్పారని ఎద్దేవా చేశారు. పదేళ్లుగా కడప ఎంపీగా ఉన్న అవినాశ్ రెడ్డి స్టీల్ ప్లాంట్ కోసం పార్లమెంటులో ఏం చేశారని నిలదీశారు. స్టీల్ ప్లాంట్ కేవలం శంకుస్థాపనలకే పరిమితమయిందని అన్నారు. ఇది శంకుస్థాపనల ఫ్యాక్టరీగా, టెంకాయలు కొట్టే ప్రాజెక్ట్ గా మారిందని చెప్పారు. 'చేయాలి చెల్లి పెళ్లి మళ్లీ మళ్లీ' అన్నట్టుగా తయారయిందని ఎద్దేవా చేశారు. మీడియా ముందు టెంకాయలు కొట్టి నిరసన వ్యక్తం చేశారు.

## తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా ఉండటానికి చంద్రబాబే కారణం: పవన్ కల్యాణ్

తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా ఉండటానికి ఏపీ సీఎం చంద్రబాబే కారణమని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేసి ఇబ్బంది పెట్టిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. గత ప్రభుత్వం ఏపీని అన్ని రంగాల్లో వెనక్కి తీసుకెళ్లిందని ఆరోపించారు.

కానీ భవిష్యత్తు పట్ల చంద్రబాబు ఓ నమ్మకాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. అందరిలోనూ నమ్మకాన్ని తెచ్చిన సీఎంకు ఆయన ధన్యవాదాలు చెప్పారు. వైసీపీ దోపిడీ, అరాచకాలను చూసే ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. 150 రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో పూర్తిగా సంతృప్తి చెందామన్నారు. రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి దిశగా వెళ్తోందని పూర్తిగా విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

**మంచినీటి సమస్యను తీర్చే బాధ్యత నాదే**

రాష్ట్రంలో మంచినీటి సమస్యను తీర్చే బాధ్యత తనదేనని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. రక్షిత మంచి నీరు ప్రతి ఒక్కరి హక్కు అన్నారు. జలజీవన్ మిషన్‌పై ప్రశ్నోత్తరాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పారు. జలజీవన్ మిషన్ అమలులో ఏపీ దేశానికే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. కలుషిత నీరు అనే మాట వినపడకుండా చేస్తామని, కిడ్నీ సమస్యలు తగ్గిస్తామన్నారు. పాడైన ఆర్వో ప్లాంట్లను పునరుద్ధరిస్తామన్నారు.

# పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

### గుడివాడ ఏరియా ఆస్పత్రిలో తనిఖీలు చేస్తున్న వాకాటి కరుణ

### వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి కరుణ

**గుడివాడ/గుడ్లవల్లేరు,ప్రాథమిక** ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వాకాటి కరుణ అన్నారు. బుధవారం గుడివాడ ఏరియా ప్రభుత్వాస్పత్రి, గుడ్లవల్లేరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఏరియా ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి పలు సూచనలు చేశా రు. బ్లడ్ బ్యాంక్, ఆపరేషన్ థియేటర్లను సందర్శించారు. రోగులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఆమె వెంట ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ఇందిరాదేవి ఉన్నారు. గుడ్లవల్లేరులో ఎన్‌సీ డీ సీడీ సర్వే, ఆర్‌బీఎస్‌కే సర్వేలను వేగవంతంగా, నాణ్యతగా నిర్వ హించాలని సూచించారు. పీహెచ్‌సీలో లాబ్‌లను, రికార్డులను ఆమె పరిశీలించారు. డీఎంహెచ్‌వో గీతాబాయ్, పీహెచ్‌సీ వైద్యాధికారి గోపాల్ నాయక్, డాక్టర్ యశశ్విని పాల్గొన్నారు.



# పదేళ్లు ఏం వెలగబెట్టారని మమ్మల్ని దిగిపొమ్మంటున్నారు..

దేశానికి దశ-దిశ సూచించిన నేత పీవీ పుట్టిన గడ్డ కరీంనగర్. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ఈ కరీంనగర్ గడ్డపై నుంచే సోనియమ్మ మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత త్యాగానికైనా సిద్ధమవుతుందని సోనియమ్మ నిరూపించారు. కరీంనగర్‌లో బీజేపీని గెలిపిస్తే జిల్లాకు ఏం ఒరిగింది? కరీంనగర్ అభివృద్ధి కోసం బండి సంజయ్ పార్లమెంట్‌లో ఎప్పుడైనా ప్రశ్నించారా? జిల్లా అభివృద్ధికి చిల్లి గవ్వ తెచ్చారా ?. అలా చేసి ఉంటే జిల్లాలో సాగు నీటి ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలేవా?.

పదేళ్లలో రూ.20లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్.. రూ.100 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధి ఎందుకు చేయలేదు ?. ప్యాకేజీ 9 ఎందుకు పూర్తి చేయలేదు?. గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ప్రమాదవశాత్తు మరణించిన గల్ఫ్ కార్మికులకు రూ.5లక్షల ప్రమాదబీమా అందిస్తున్నాం. కేసీఆర్ పదేళ్లలో చేయలేని పనులను మేం పది నెలల్లో చేసి చూపించాం. ఏలేశ్వరం పోయినా శనేశ్వరం వదలలేదన్నట్లు.. వాళ్లను ఓడించినా వాళ్ల తీరు మమారలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా వచ్చింది.. ఇప్పుడు వాళ్ల వేషాలు చూస్తోంటే వాళ్ల మెదడు కూడా పోయినట్టుంది. పదేళ్లు ఏం వెలగబెట్టారని.. పదినెలల్లో మనల్ని దిగి పొమ్మంటున్నారు ?. మీ నొప్పికి మా కార్యకర్తలకు మందు ఎక్కడ పెట్టాలో తెలుసు. రుణమాఫీపై దుష్ప్రచారం చేసున్న మీకు.. ధైర్యం ఉంటే నిజాన్ని ఎదుర్కొనే సత్తా ఉంటే అసెంబ్లీకి రా. మా వ్యవసా శాఖ మంత్రి సమాధానం చెబుతారు.

పది నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చాం. లెక్క కట్టి చూపిస్తా. ఒక్క తల తగ్గినా నేను క్షమాపణ చెప్పేందుకు సిద్ధంగా ఉన్నా. మీ పదేళ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో.. మా పదినెలల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో చర్చకు పెడదాం రా. ఆనాడు వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన చరిత్ర కేసీఆర్‌ది. కానీ ఇప్పుడు 66 లక్షల 1కోటి 53లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది. ఆయన కట్టిన కాళేశ్వరం కుంగిపోయినా.. ఒక్క చుక్క కాళేశ్వరం నీళ్లు లేకుండా 1కోటి 53లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది. పదేళ్లలో కేసీఆర్ ప్రాజెక్టుల కోసం రూ.లక్షా 23 వేల కోట్లు ఖర్చు చేశారు. ఏ ప్రాజెక్టునైనా పూర్తిచేశారా? ప్రజలకు నీళ్లు ఇచ్చామని చెప్పగలరా?. రంగనాయక్ సాగర్ కోసం సేకరించిన భూముల్లో హరీశ్ రావు ఫామ్ హౌస్ కట్టుకున్నారు. అన్నీ లెక్కలు తీస్తాం.. అన్నీ బయటకు తీస్తాం.

కొండపోచమ్మ సాగర్ కట్టింది కేసీఆర్ ఫామ్ హౌస్‌కు నీళ్లు తీసుకెళ్లేందుకే. బావ కళ్లల్లో ఆనందం చూడటానికి బామ్మర్ది డ్రగ్స్ తీసుకున్నా పట్టుకోవద్దట. పేదలకు ఒక చట్టం నీకో చట్టమా?. ముఖ్యమంత్రిగా నా నియోజకవర్గ ప్రజలకు నీళ్లు ఇచ్చేందుకు నారాయణపేట్ కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేద్దామంటే కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. పరిశ్రమలు తెస్తే మా ప్రాంతానికి ఉద్యోగాలు వస్తాయని అనుకుంటూ భూసేకరణ జరగకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు..

కొంత మంది రౌడీ మూకలను తయారు చేసి అధికారులపై దాడి చేశారు. పైగా కేసులు పెట్టారని అంటున్నారు. నీ కొడుకు, నీ అల్లుడు భాషను మీరు సమర్థిస్తారా కేసీఆర్. తెలంగాణలో పరిశ్రమలు పెట్టోద్దా.. మా పిల్లలకు ఉద్యోగాలు రావొద్దా?. పదేళ్లు పాలించిన మీరు భూసేకరణ చేయలేదా ?. కొండమ్మ పోచమ్మ సాగర్‌లో భూములు గుంజుకున్న చరిత్ర మీది. కొడంగల్‌లో భూసేకరణ చేస్తే మీకు కడుపుమంట దేనికి ?.

కొడంగల్ అంటే మీకు ఎందుకు ఇంత కక్ష. అభివృద్ధి జరగాలంటే భూసేకరణ జరగాల్సిందే. భూములు కోల్పోయి బాధలో ఉన్నవారిని మా ప్రభుత్వం అక్కున చేర్చుకుంటుంది. పరిహారం పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేటీఆర్ ఢిల్లీ కాదు చంద్ర మండలం పోయి ఫిర్యాదు చేసుకున్నా సరే చేసిన కుట్రకు నువ్వు ఊచలు లెక్కబెట్టాల్సిందే. చివరగా కేసీఆర్‌కు ఒక్క మాట చెబుతున్నా.. అసెంబ్లీకి రా సామి.. ఒక్కసారి రా" అని సీఎం రేవంత్ అన్నారు.

# భూదాన్ భూముల చెర!

**పరిగి,** పరిగి మండలం నారాయణపూర్ గ్రామంలో సర్వేనంబర్లు 143, 144, 145లు పూర్తిగా భూదాన్ భూములే ఉన్నాయి. 143లో 14.15 ఎకరాలు, 144లో 13.13 ఎకరాలు, 145లో 5.04 ఎకరాల భూమి భూదాన్ బోర్డు భూములే. ఈ సర్వే నంబర్లలో మొత్తం 32.32 ఎకరాలు ఉంది. ఈ భూములన్ని ఖహాస్రా, శేత్వార్ రికార్డులలో బెన్నూరు చెన్నప్ప, శంకరప్ప పేరిట వస్తుంది. 1975 తర్వాత భూదాన్ బోర్డు పరిధిలోనికి వెళ్లింది. అప్పట్లో 1976లో 32.32 ఎకరాల భూములను నారాయణపూర్ గ్రామానికి చెందిన ఏడు మంది జి.పాపన్న, రామయ్య, లాలుఅహ్మద్, ముసలయ్య, మాల అంతన్న, టి.రామన్న, కె.ఎల్లన్నకు భూదాన్ బోర్డు ద్వారా కేటాయించారు. వీరంతా గత ముప్పై ఏళ్లపాటు పంటలు సాగు చేసుకుంటూ వచ్చారు. భూదాన్ బోర్డు ద్వారా పేదల పంపిణీ చేసిన తర్వాత 30 ఏళ్లపాటు పేదలు పంటలు సాగు చేసుకున్నారు. ఆ తర్వాత బెదిరింపులకు గురి చేసి వారిని పొజిషన్ నుంచి తప్పించి ఇతరుల చేతుల్లోకి తీసుకున్నారు.

**తిరిగి పట్టాలు ఇప్పించేవరకు**

2005-06 వరకు భూదాన్ బోర్డు వారు కేటాయించిన పేర్లే రికార్డుల్లో వస్తున్నాయి. ఆ తర్వాత అప్పట్లో మొదట భూమి పట్టదారు వారసులు ఆ భూములు బాగా లేవు, మరోచోట చూపిస్తానని పొజిషన్‌లో ఉన్న రైతులను నమ్మించి వారిని అక్కడి నుంచి వెళ్లిపోయేలా చేశారు. తర్వాత చెన్నప్ప, శంకరప్ప వారసులైన విజయశంకర్, ప్రభులింగం, సుధీర్‌లు రికార్డుల్లోకి వచ్చారు. వీరి నుంచి 32.32 ఎకరాల భూమిని జి.రామయ్య, భూదేవి, రామారావు, అమీనా, జహీరా, రాములమ్మ, నాగిరెడ్డి, నరేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి కొనుగోలు చేశారు. పైతొమ్మిది మంది పేర్ల మీద నుంచి 2007, 2008లలో వివిధ డాకుమెంట్ల ద్వారా 9.15 ఎకరాలు ఓ స్టీల్ కంపెనీ పేరిట, 23.07 ఎకరాలు ఓ మెటల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట రిజిస్ట్రేషన్‌లు అయ్యాయి. అప్పటి నుంచి ఈ భూదాన్ భూములన్నీ ఇద్దరి వ్యక్తుల ఆధీనంలోనే ఉన్నాయి. ఆ స్టీల్ కంపెనీలో 15 ఏళ్ల కిందటే నిర్మాణాలు చేపట్టారు. ఓ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఉన్న భూములు సైతం వారి ఆధీనంలో ఉన్నాయి. అయితే భూముల స్థానంలో వేరేచోట చూపిస్తామని నమ్మించి మొదటి పట్టదారు వారసులు, ఆ తర్వాత కనిపించకుండా పోయారు. అప్పటి నుంచి సదరు పేద రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే ఇట్టి భూములను ఆ తర్వాత కూడా భూదాన్ బోర్డు రెండోసారి సదరు రైతులకే ఇస్తూ పత్రాలను కూడా అందజేసింది. భూదాన్ బోర్డు కూడా ఈ భూములను తాము సూచించిన రైతులకు ఇప్పటించాలని రెవెన్యూ శాఖకు లేఖ రాసిందని, దాని ఆధారంగా తిరిగి పట్టాలు ఇప్పించాలని బాధిత రైతులు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

**భూదాన్ భూములేనని తేల్చిన కూడా**

బాధిత రైతులు కలెక్టర్, ఆపై ఉన్నతస్థాయి అధికారులు ఫిర్యాదులు చేయడంతో రెవెన్యూ అధికారులు భూములు సందర్శించి భూదాన్ భూములేనని తేల్చారు కూడా. రెవెన్యూ అధికారులు గతంలోనే ఈ భూములు ప్రభుత్వానికి చెందినవని కబ్జాలోకి వచ్చిన వారు శిక్షార్హులని బోర్డులను ఏర్పాటు చేయించిన సంగతి విధితమే. ఈ ఇదే భూమిలో ఓ స్టీల్ ఇండస్ట్రీ రన్నింగ్ అవుతుండగా, మరో కంపెనీ పేరిట ఆధీనంలో ఉన్నది. అయితే తాము భూములను సేల్‌డీడ్ ద్వారా కొనుగోలు చేశామని సదరు కంపెనీలు కోర్టు ఆశ్రయించగా, స్టే ఇచ్చింది. స్టే గడువు కూడా పూర్తయింది. భూదాన్ బోర్టు కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు సూచించిన ఇప్పటి వరకు బోర్డు అసలు ముందుకు సాగడం లేదు. ఉన్నతస్థాయిలో ఒత్తిడిల వల్లనే అధికారులు ముందుకు కదలడం లేదని చెబుతున్నారు. ఇదిలా ఉండగా బాధితులు మాత్రం తమకు భూములు ఇప్పించాలి అధికారులు కోరుతున్నారు.

**రూ.80 కోట్ల పైమాటే...**

ఈ భూములు ఎకరా రెండు కోట్లకుపైగా పలుకుతున్నది. అయితే పేదలకు అనుభవించాల్సిన భూమి బడాబాబుల చేతుల్లో ఉంది. ఈ భూమి విలువ దాదాపుగా రూ.80 కోట్లకుపైగా ఉంటుంది. ఇదంతా కొందరు బడానేతలే పారిశ్రామిక నేతలకు వత్తాసు పలికి అప్పగించారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

**ఏళ్లుగా పోరాడుతున్నం**

భూదాన్ ద్వారా పట్టాలు పొందిన రైతులకు కొందరు మాయమాటలు చెప్పి పొజిషన్ నుంచి మమ్మల్ని తప్పించారు. ఆ తర్వాత రికార్డులు మార్చి ఇతరులకు విక్రయించారు. వీటి గురించి గత ఐదేళ్లుగా పోరాడుతున్నం. భూదాన్ బోర్డు నుంచి పొజిషన్ చూపించాలని తహసీల్దార్‌కు లేఖ పంపించే వరకు పోరాటం చేసినం. ఇంకా చేస్తున్నం. ఈ భూముల్లో కబ్జా చేసిన వారిని విడిపించే వరకు పోరాడతం.

నారాయణపూర్‌లోని 143,144,145 సర్వే నంబర్లలోని 32.32 ఎకరాల భూమిపై విచారణ జరిపి భూదాన్ భూములుగా గతంలోనే గుర్తించారు. రికార్డులు స్వాధీనం చేసుకుని బోర్డులు కూడా గతంలో పెట్టారు. అప్పట్లో ఆయా కంపెనీల వారు స్టే తెచ్చుకున్నారు. మేము కూడా కౌంటర్ దాఖలు చేస్తాం. భూదాన్ భూములు క్రయ,విక్రయాలు చేయడం చట్టరీత్యా నేరం. అయితే ఉన్నతాధికారుల సూచనల మేరకు పొజిషన్ తీసుకునేందుకు ముందుకు వెళతాం.

# రాజకీయ అస్త్రాలుగా 'చొరబాట్లు'

దేశ సరిహద్దుల భద్రత అనేది ప్రపంచంలోని ఏ దేశానికైనా అత్యంత కీలకం, ప్రాధాన్యమున్న అంశం. ఒక్క భూమార్గంలోనే కాకుండా జల, ఆకాశ మార్గాలలో కూడా పహారా కాస్తుంటారు. ముంబాయి, న్యూఢిల్లీల కంటే కూడా ఎక్కువగా జార?ండ్ %-% పశ్చిమ బెంగాల్ గగనంలో ఎగిరే ప్రతి పక్షిపై సైతం భారత వాయుసేన కన్నేసి ఉంచుతుంది అంటే ఆశ్చర్యం కలుగుతుంది. దేశ సరిహద్దులను కాపాడటం సాయుధ బలగాల విధి. ఈ దృష్ట్యా భారతదేశ సరిహద్దుల భద్రత అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం.

సరిహద్దుల ఆవలి వైపు నుండి ఎవరైనా అక్రమంగా మన మాతృభూమికి అడ్డదారిన వస్తున్నారంటే అది ఒక రకమైన భద్రతా వైఫల్యం. కేంద్రంలో గత పదేళ్లుగా నరేంద్ర మోదీ ప్రభుత్వం అక్రమ చొరబాటుదారుల విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తోంది. ప్రత్యేకించి ఎన్నికల సందర్భంగా చొరబాటుదారుల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ ఆ తర్వాత మిన్నకుండిపోతుంది! సరిహద్దుల్లోని అస్సాం, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాలలో ఖుస్బెటియా (చొరబాటుదారులు)ల గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదే పదే అరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పుడు సరిహద్దు రాష్ట్రాలు దాటి వాటిని అనుకుని ఉన్న రాష్ట్రాలలో కూడ చొరబాటుదారులు అనే ఒక అంశాన్ని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, బీజేపీ శ్రేణులు ఎన్నికల ప్రచారాస్త్రంగా వాడుకుంటున్నారు. జార?ండ్ శాసనసభ ఎన్నికలలో కేవలం బంగ్లాదేశ్ చొరబాటుదారులు అనే ఏకైక అంశం ఆధారంగా బీజేపీ అగ్రనాయకత్వం ప్రచారం చేస్తుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దేశంలో కెల్లా ఎక్కువ ఖనిజ సంపద ఉన్న రాష్ట్రంగా ఉన్నా పేదరికంలో ముగ్గుతున్న జార?ండ్‌లో అభివృద్ధి, సంక్షేమంకు బదులుగా చొరబాటుదారులు అనే అంశాన్నే కమలనాథులు ప్రచారాస్త్రంగా ఉపయోగించుకుంటున్నారు.

ప్రాంతీయ రాజకీయ పక్షాలకు సైద్ధాంతిక విరోధి అయిన బీజేపీ జార?ండ్ రాష్ట్రంలోని బలీయమైన జె.యం.యం.ను రాజకీయంగా నిలువరించడానికి విస్తృతంగా చేస్తున్న చొరబాటుదారుల ప్రచారం, ఒక రకంగా, దేశ సరిహద్దులపై నిరంతరం పహారా కాస్తూ మాతృభూమి రక్షణకై ప్రాణాలు అర్పించే వీర జవాన్‌లను అవమానపరచడమే కాదూ? అంతర్జాతీయ సరిహద్దులు కలిగిన రాష్ట్రాలలో సాధారణంగా, సరిహద్దులకు సమీపంలో ఉన్న భూభాగం కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలో ఉంటుంది. ఆ విధంగా పశ్చిమ బెంగాల్‌లో బంగ్లాదేశ్ సరిహద్దుకు 50 కిలోమీటర్ల దూరం వరకు భారత భూభాగం రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో కాకుండా కేంద్ర హోం శాఖ అధీనంలో





ఉంటుంది. మరి బంగ్లాదేశ్ చొరబాటుదారులు అమిత్ షా అజమాయిషీలోని 50 కిలోమీటర్ల దూరాన్ని సురక్షితంగా దాటితే గానీ మమత బెనర్జీ రాష్ట్రానికి, ఆ తరువాత దాన్ని దాటి జార?ండ్‌కు చేరుకోలేరు కదా.

అక్రమంగా, అడ్డదారిన ఒక్క జార?ండే అని ఏమిటి, దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రానికి అయినా ఎవరైనా విదేశీయులు వస్తే నిస్సందేహంగా అడ్డుకోవాలి, ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అభ్యంతరం ఉండకూడదు. అయితే చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తున్నారని జార?ండ్ సర్కార్‌ను నిందిస్తున్న కేంద్రం, మరి చొరబాటుదారులు దేశ భూభాగంలో అడుగుపెడుతుండగా ఎందుకు అడ్డుకోలేకపోయింది? ఇదీ ఇప్పుడు అడగవలసిన ప్రశ్న.

అధికారికంగా, దర్జగా వీసా పొంది భారత్‌లోకి అడుగుపెట్టే అవకాశం ఉన్నప్పుడు అడ్డదారిన ఎవరు, ఎందుకు వస్తారు?

ఇక అధికారికంగా గమనిస్తే, ప్రపంచంలోకెల్లా అత్యధిక భారతీయ వీసాలు పొందే దేశం బంగ్లాదేశ్. అశ్చర్యం ఏమిటంటే అత్యంత సన్నిహిత దేశానికి మాత్రమే వీసా రుసుం చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది, బంగ్లాదేశీయులు ఒక్క రూపాయి కూడ చెల్లించవల్సిన అవసరం లేకుండా భారతీయ వీసా పొందె అవకాశాన్ని మోదీ సర్కారు కల్పించింది. ఈ రకంగా సందర్శక వీసాలు పొందినవారు తమ దేశానికి తిరిగి వెళ్లిపోతారు. అయితే ఒకవేళ ఆఫ్రికన్ల తరహా భారతదేశంలో తిష్ఠ వేస్తే వారిని గుర్తించి, పట్టుకుని వెనక్కి పంపే నిఘా వ్యవస్థ ఎంత వరకు పని చేస్తుందనేది కూడా ఒక ప్రశ్నే.

ఆదివాసీ తెగల సంఖ్య తగ్గిపోతుందని బీజేపీ చేస్తున్న వాదన సరైనదే. అయితే ఈ పరిస్థితి ఒక్క జార?ండ్‌కే పరిమితం కాలేదు. తెలుగునాట ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఛత్తీస్‌ఘఢ్ దాకా గిరిజనుల ప్రాబల్యం అన్ని ప్రాంతాలలోనూ తగ్గిపోయింది. కారణమేమిటి? అటవీ ప్రాంతాలలో అభివృద్ధి కొరవడి జీవనోపాధికై మైదాన ప్రాంతాలకు వలసలు వెళ్ళడం వలన గిరిజనుల జనాభా తగ్గిపోతోంది.

కేవలం బెంగాలీ భాష మాట్లాడుతున్నందుకు భూమి పుత్రులు అయిన స్థానికులను కూడ మతం ఆధారంగా బంగ్లాదేశీయులు అని ముద్ర వేస్తున్నారు. ఇది ఆందోళనకరం. జార?ండ్ ఓటర్లలో సగభాగంగా ఉన్న ఆదివాసీ, ముస్లిం ఓటర్లలో అత్యధికులు హేమంత్ సోరెన్ నాయకత్వానికి బాసటగా నిలుస్తున్నారన్న రాజకీయ అక్కసుతో బీజేపీ నాయకత్వం బంగ్లా చొరబాటుదారుల ఆంశాన్ని ప్రస్తావిస్తుందని విమర్శకులు చేస్తున్న వాదనలో సహేతుకత ఉంది.

చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి, దీనిపై ఎవరికీ ఆక్షేపణ లేదు. అయితే చొరబాట్లను ప్రతి ఎన్నికలలో ఒక రాజకీయ అంశంగా ప్రస్తావించడం దేనిని సూచిస్తుంది? చొరబాట్లను నిర్మూలించలేమనే కాదూ? ఇది ఓటర్లకు ఒక తప్పుడు సంకేతం పంపుతుంది. అంతే కాదు, దేశ సరిహద్దుల రక్షణకు నిరంతరం అప్రమత్తంగా శ్రమించే వీర జవాన్ల త్యాగాలను అవమానించడమే అవుతుంది.

## జోయా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో 11 వార్డు చాంద్ బడా పారిశుద్ధ కార్మికులకు సన్మానం





**నంద్యాల బ్యూరో. నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** జోయా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో తన కూతురి పుట్టిన రోజు సందర్భంగా 11 వార్డు చాంద్ బడా లోని పారిశుద్ధ్య కార్మికులకు శాలువాతో సన్మానం చేసి స్వీట్ మరియు ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది.జోయా హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు కరీముల్లా మాట్లాడుతు ప్రతిరోజు పారిశుద్ధ కార్మికులు సూర్యోదయం కాకముందే నిద్రలేచి పట్టణాలను మరియు మన వార్డులను శుభ్రపరచి మరియు మురికి కాలువలలోని చెత్తాచెదారాన్ని తొలగించి వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను అందరూ గుర్తించాలని కరోనా సమయంలో కూడా ఎంతో ముఖ్యపాత్ర పోషించిన పారిశుద్ధ కార్మికులను ప్రతి ఒక్కరు గౌరవించాలని అదేవిధంగా వారి ఆరోగ్య విషయంలో మరియు వారి సమస్యలపై ప్రభుత్వ అధికారులు మరియు ప్రజలు స్పందించి ఆదుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపాలిటీ శానిటేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ , శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్ , 11 వార్డు సచివాలయ అడ్మిన్ సెక్రటరీ మక్బుల్ హుస్సేన్ , శానిటేషన్ సెక్రటరీ సంజీవ , మరియు సచివాలయ సిబ్బంది, వార్డు పారిశుద్ధ కార్మికులు, జోయా హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులే పంటల భీమా ప్రీమియం చెల్లించాలి



**కొత్తపల్లి నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** మండల పరిధిలోని నందికుంట గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమన్ని మండల వ్యవసాయధికారి మహేష్ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించి మినుము పంటలను సందర్శించరు

రైతులు రబీ సీజన్లో సాగు చేసిన పలు పంటల యొక్క పంటల బీమా ప్రీమియం డిసెంబర్ 15 వ తేదీ లోపల చెల్లించుకోవాలని అలాగే పంట వేసిన రైతులు వారి యొక్క పంటల వివరాలు రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు.మినుము పంటలో పల్లాకు తెగులు నివారణ చర్యలు వివరించడం జరిగింది.ఈ తెగులు తెల్ల దోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది.పొలంలో అక్కడక్కడ తెగుళ్ళ ఆశించిన మొక్కలను పీకేయుట మరియు తెల్ల దోమ నివారణకు జిగురు పూసిన పసుపు రంగు అట్టలను పొలంలో 20 నుంచి 25 వరకు అక్కడక్కడ ఉంచుకొని , లింగాకర్శక బుట్టలు ఎకరాకు 8 నుంచి 12 అక్కడక్కడ ఉంచి తెగులు, దోమ ఉధృతిని అరికట్టవచ్చువిత్తిన 15 నుంచి 20 రోజులలో వేపా నూనె 5ఎంఎల్ ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేసుకొని అరికట్టవచ్చు.తెల్ల దోమ నివారణకు ఎసిఫేట్ లేదా అసిటమా ప్రైడ్ మందులను మార్చి మార్చి పిచికారి చేసుకొని అరికట్టవచ్చు. అలాగే పొలము చుట్టూ 4 వరుసల జొన్న లేదా సజ్జ ను కంచె పంటగా వేసుకోవాలి అని సూచించడం జరిగింది.పశు సంవర్ధక శాఖలో

గోకులం షెడ్,సీసనల్ టీకాలు, పశు గణన,సూపర్ నేపియర్ గడ్డిపెంపకం మరియు పశు భీమా గురించి గ్రామ పశుసంవర్ధక సహాయకుడు. తెలియజేసారు.పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాధికారి %ఖ%.మహేష్, గ్రామ వ్యవసాయ సహాయకుడు వి. శివకృష్ణ నాయక్, ఏ హెచ్ ఏ శివ నాయక్ మరియు రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

## పుణ్యక్షేత్రాలను సందర్శించిన రెవెన్యూ డివిజనల్ అధికారిణి



**కొత్తపల్లి: నవంబర్ 20పల్లె వెలుగు న్యూస్** మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రాలైన కొలనుభారతిదేవి, సంగమేశ్వరం వద్ద ఉమామహేశ్వరాలయాన్ని బుధవారం ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి నాగజ్యోతి దర్శించుకున్నారు. ముందుగా ఆమె కొలనుభారతి దేవి ఆలయాన్ని చేరుకున్నారు. ఆలయ పురోహితులు శ్రీనివాస శర్మ, రామయ్యలు ఆలయ సంప్రదాయంతో స్వాగతం పలికారు. అమ్మవారికి కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతి వంటి విశేష పూజలు చేసుకున్నారు. అదేవిధంగా సప్తశివాలయాలలో పూజలు చేసుకొన్నారు. అనంతరం సంగమేశ్వరం చేరుకొని కృష్ణానదిలో కార్తీక దీపాలు వదిలారు. ఎగువన ఉమామహేశ్వరాలయంలో లలితాదేవి అమ్మవారికి, శివలింగానికి కృష్ణాజలాలతో అభిషేకం, అర్చనలు, మంగళహారతీ వంటి విశేషపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆమెవెంట తహసీల్దార్ ఉమారాణి, వీఆర్వోలు ఉన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** ):ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమన్న అంధ్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

భాస్కర్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ రవికుమార్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కూటమి ప్రభుత్వం హామీ మేరకు రైతుకు 20,000 పెట్టుబడి సాయం

ప్రస్తుత రబీ సీజన్లోనే ఇవ్వాలి

అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. అన్ని

మండల కేంద్రాలలో మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. దళారీల వ్యవస్థను రద్దు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రాజెక్టుల పరిధిలోని పంట కాలువలను ఆధునికరించాలి. వృధాగా లక్షల క్యూ చెక్కుల నీరు సముద్రపాలు కాకుండా చెరువులకు అనుసంధానం చేయాలి .వర్షపాతం పంటల సాగు దిగుబడి తదితరాంశాలను పరిగణములకి తీసుకొని కరువు మండలాలను ప్రకటన చేయాలి. కరువు సహాయక చర్యలు చేపట్టాలి .రాయలసీమ ప్రాంతంలోని 3.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హెచ్ ఎల్ సి కెసి కెనాల్ ఆధునీకరణకు విధులు కేటాయించాలి. వెనుకబడిన మెట్ట ప్రాంతాల అభివృద్ధికి ఉజ్వల పంటలను అభివృద్ధి పరచాలి.

వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేసి వలసల నివారణకు కృషి చేయాలి.ఎన్టీఆర్ జలసిరి మైక్రో ఇరిగేషన్ పథకాలను అవసరమైన రైతులందరికీ వర్తింపజేయాలి.గత ప్రభుత్వం ప్రారంభించిన వ్యవసాయ విద్యుత్ మీటర్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమింప చేయాలి.రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు ప్రకాశం జిల్లాల త్రాగు సాగునీటి ప్రాజెక్టుల సత్వర పూర్తికి నిధులు కేటాయించాలి.



# చెత్త నిర్వహణ కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించండి.



### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 20పల్లె వెలుగు న్యూస్**

తిరుపతి నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్త ను నిర్వహణ కోసం తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తూకివాకం వద్ద ఉన్న తడి, పొడి చెత్త నిర్వహణ, హెూటల్స్ వేస్ట్ తో గ్యాస్ తయారీ కేంద్రం, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ కేంద్రాల నిర్వహణపై బుధవారం సంబంధిత అధికారులతో నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి వద్ద నుండి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. తద్వారా చెత్త నిర్వహణ సులభతరం అవుతుందని అన్నారు. తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన ప్లాంట్ల ను సమర్ధవంతంగా వినియోగించాలని అన్నారు. అన్ని ప్లాంట్లు 100 శాతం నిర్వహణలో ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ముఖ్యంగా నగరంలో భవన నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించి నిర్వహణ చేయాలని అన్నారు. భవన నిర్మాణ వ్యర్థాల ప్లాంట్ లో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు..మురుగునీటి.శుద్ధి కేంద్రం నీటి సాంద్రతను తిరుపతి ఐఐటి వారితే పరీక్షలు చేయించాలని అన్నారు. ఈ



సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య , సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.సి.పి. మాహాపాత్ర, డి. ఈ లు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజార్లు, తదితరులు అన్నారు.

# లాడ్జీల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

### సిఐ రామాంజులు

**మంత్రాలయం, న్యూస్** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలోని ప్రైవేటు లాడ్జీల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సిఐ రామాంజులు కోరారు. బుధవారం స్థానిక పోలీస్టేషన్ లో ఎస్సై పరమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లాడ్జీల్లో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. లాడ్జీల్లోనే కాదు లాడ్జీలకు ముందు వైపు, ఇరువైపులా సిసి కెమెరాలు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. లాడ్జీల రూముల ధరలు భక్తులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు



తీసుకోవాలని కోరారు. లాడ్జీల యజమానులతో లీజుకు తీసుకున్న నిర్వాహకులు బాడుగలు తగ్గించుకుని భక్తులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో లాడ్జీల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం



**పాములపాడు నవంబర్ 20పల్లె వెలుగు న్యూస్**

పాములపాడులో శాఖ గ్రంథాలయ అధికారి సి.వి. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వివిధ కార్యక్రమాలు, విద్యార్థినీ.విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసే కార్యక్రమంతో బుధవారం ఘనంగా ముగిశాయి. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు,సాయిరాం, హైస్కూల్ లైబ్రేరియన్ రంగారెడ్డి లు హాజరు కావడం జరిగింది. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జడ్పీ హైస్కూలు ,ఉర్దూ స్కూల్ లలో నిర్వహించిన వ్యాసరచన ,వక్తృత్వ, మరియు మ్యూజికల్ చైర్స్, స్కిప్పింగ్ ,రన్నింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠకులు వీరన్న ,రాముడు గౌడ్, పరమేశ్వరుడు ,వెంకట్ రాముడు మరియు విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల డోన్ మండలాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగు నీరు అందిస్తాం.





### -నంద్యాల జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాజకుమారి గణియా.

**బేతంచెర్ల నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** గోరుకల్లు రిజర్వాయర్ నుండి బేతంచెర్ల, డోన్,ప్యాపిలి మండలాలలోని అన్నిగ్రామాలకు 350 కోట్ల రూపాయలు వ్య యంతో భారీ శుద్ధజలప్రాజెక్ట్ పనులను మాజీ ముఖ్యమంత్రి వై ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో,అప్పటి ఏపి. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాధ్ రెడ్డి ప్రత్యేక కృషి, చొరవతో,గోరుకల్లు రిజర్వాయర్ నుండిపైపు లైన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించే పథకం బేతంచెర్ల పట్టణం వరకు శుద్ధి చేసిన తాగునీరు అందింది. ప్రస్తుతం ఈ వాటర్ గ్రిడ్ పనులను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా బుధవారం బుగ్గానిపల్లె తాండ దగ్గరున్న వాటర్ గ్రిడ్%ఎ%ను సందర్శించారు. ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగింది. వచ్చే వేసవి నాటికి డోన్ మండలం లోని గ్రామాలకు ఈ వాటర్ గ్రిడ్ పనులు పూర్తి చేసి,డోన్ ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందేవిధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, అధికారులు,ఇంజనీర్లు మేఘా సంస్థ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.





## ఎర్రమట్టి,ఇసుక ను అక్రమంగా తరలిస్తే చర్యలు

### తహసీల్దార్ ఎస్ రవి

**మంత్రాలయం , న్యూస్** ఇసుక, ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఎస్ రవి హెచ్చరించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సూగూరు గ్రామానికి చెందిన ట్రాక్టర్ల యజమానులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక విధానం ద్వారా స్థానికంగా ఉండే నదులు వాగుల వద్ద నుంచి అవసరమైన ప్రజలు పొందవచ్చని తెలిపారు. దాని ఆధారంగా ట్రాక్టర్ల యజమానులు వ్యాపారులు చేయాలనుకుంటే భూగర్భ గనుల శాఖ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. జెసిబి లతో ఇసుకను ఎర్రమట్టిని పెకలించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గృహ అవసరాలకు ఇసుక అవసరమైన వారు స్థానిక సచివాలయాల్లోని కార్యదర్శుల వద్ద తప్పనిసరిగా అనుమతి తీసుకుని పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జైభీమ్ ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న జిల్లా ఉపాధ్యక్షులు రత్నం పాల్గొన్నారు.



## పులికూనలా...పిల్లి పిల్లలా

### -పరిశీలించిన అటవీశాఖ అధికారులు
### -ఆందోళన వద్దూ అవి జంగంపిల్లి పిల్లలే
### - ఎఫ్ఎస్ఓ జ్యోతి స్వరూప్



**కొత్తపల్లి:నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** వరిపొలాల్లో నాలుగు జంతుకూనలు ప్రజల కంటపడడంతో కలకలం రేగింది. అవి పులికూనలా...? పిల్లిపిల్లలా..? అన్న భయంతో ప్రజలు, రైతులు ఆందోళన చెందారు. వివరాల్లోకి వెలితే మండల కేంద్రం నుంచి హరిహరం పోయే రహదారిలో గోవిందు అనే రైతుపొలంలో నాలుగు జంతుకూనలు రైతులకు బుధవారం దర్శనమిచ్చాయి. అటువైపుగా వెల్లిన రైతులు విషయాన్ని అటవీశాఖ అధికారులకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. ఎవ్వరూ ఆందోళన చెందవద్దని అవి పులికూనలు కాదని జంగంపల్లి పిల్లలేనని ఎఫ్ఎస్ఓ జ్యోతిస్వరూప్ తెలిపారు. సాయంత్రం వరకు అటవీశాఖ సిబ్బందిని భద్రతగా ఉంచామని పిల్లి తన పిల్లలను తీసుకువెల్లిందని చెప్పారు.

# మురుగునీరు నిలవకుండా చర్యలు చేపట్టండి



## పూడికతీత పనులు వేగవంతం చేయాలి

## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్**...నగరంలోని మురుగు కాలువల్లో మురుగునీరు ప్రవాహానికి ఆటంకాలు ఉన్న ప్రదేశాలలో, ఆయా కాలువల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జోహరపురం, జమ్మిచెట్టు, రాధా, రేణుక నగర్, రిచ్మండ్ కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, తదితర ప్రాంతాల్లో కమిషనర్ అధికారులతో కలిసి పర్యటించి, ఆయా కాలనీల స్థానికులతో మాట్లాడారు. స్థానికులు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా పలు కాలనీల సమస్యల ప్రదేశాలను పరిశీలించారు. సరైన అనుసంధానం లేక మురుగునీరు బయటకు వెళ్లేందుకు ఆస్కారం లేని చోట్ల, అవసరమైన నిర్మాణాలను చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. మురుగుకాలువల్లో పూడికతీత పనులు మరింత వేగవంతంగా చేయాలని, మురుగునీరు సజావుగా ప్రవహించేందుకు ఆటంకం కలిగించే ప్రదేశాలను వెంటనే శుభ్రం చేయాలని కమిషనర్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గిరిరాజు, పట్టణ ప్రణాళిక సూపర్వైజర్ అంజాద్ బాషా, ఏఈ ప్రవీణ్, శానిటేషన్ ఇంస్పెక్టర్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 26న అనంత డిగ్రీ కళాశాల లో జాబ్ మేళా



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఈనెల నవంబర్ 26న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమం శాసనసభ్యులు భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోనిఅనంత డిగ్రీ కళాశాలలో నవంబర్ 26న జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరెస్పాండంట్ అనంత రామసుబ్బారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం జాబ్ మేళాకు సంబంధించిన ఫ్లైయర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో 6 ప్రైవేటు కంపెనీలు హేట్టిరో ల్యాబ్స్ బ్లూ స్టార్ కెమికల్ లిమిటెడ్ ధైక డైకిన్ ఇండియా లిమిటెడ్ ఎల్ అండ్ టి కన్స్ట్రక్షన్స్ ఏషియన్ ఆటో పార్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఐటీఎం స్కిల్ అకాడమీ చెందిన ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనేవారు పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బి.టెక్, పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఇంటర్వ్యూకు పాల్గొనే అభ్యర్థులు రెజ్యూమ్, ఆధార్ కార్డ్ జిరాక్స్, పాస్పోర్ట్ సైజు ఫోటో, విద్యా అర్హత పత్రాలు తీసుకోని రావాలని తెలిపారు. దీనికి సంబంధించిన ఇతర వివరముల కొరకు 8790895790, 9701303790 నెంబర్లకు లేదా సంప్రదించాలని అనంత సుబ్బారెడ్డి తెలిపారు.

# బాలింతలకు వ్యాధినిరోధక టీకాలపై అవగాహన కార్యక్రమం

## డెమో శ్రీనివాసులు

**కర్నూలు జిల్లా పల్లె వెలుగు న్యూస్**...బుధవారం ఉదయం 11 గంటలకు ముజఫర్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలోని 82 వ సచివాలయంలో గర్భవతులకు ,బాలింతలకు వ్యాధినిరోధక టీకాలపై డెమో శ్రీనివాసులు అవగాహనకల్పించినారు,అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుంచి ఐదు సంవత్సరముల చిన్నారులకు టీకాలు వేయడము వలన పలు రకాల ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని ,తల్లులు తప్పక పిల్లలకు నిర్దేశించిన ప్రకారము తప్పకుండ టీకాలు వెయిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎలాంటి వైరస్ లకు గురికాకుండా ఆరోగ్య వంతంగా ఉంటారని తెలిపారు. మిజిల్స్ రుబెల్ల ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే 9 నుండి 12 నెలల వయస్సులో చిన్నారులకు మొదటి డోస్-1,16 నుంచి 24 నెలలల వయస్సులో ఉన్నవారికి రెండో డోస్-2 తప్పనిసరిగా ఇవ్వాలని ఈ వ్యాక్సిన్ వేయడము వలన చిన్నారుల్లో వ్యాధినిరోధక శక్తి పెరిగి భవిష్యత్తులో వారికి తట్టు రాకుండా ఉంటుందని తెలిపారు.షెడ్యూల్డ్ ప్రకారము 5,10,16 సంవత్సరాల వయస్సు వారీగా ఇచ్చిన అన్నీ రకాల వ్యాక్సినేషన్లను నమోదు చేయాలని , గర్భిణిలకు రెండు టిడి డోసు వ్యాక్సిన్ తో పాటు ఐరన్ మాత్రలు ఇవ్వాలని సిబ్బందికి సూచించినారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య విద్యా బోధకురాలు పద్మావతి ,సచివాలయ ఆరోగ్య కార్యకర్త స్వర్ణలత ,ఆశా కార్యకర్తలు సునీత,రాఘవేంద్ర మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



# జాతీయ క్రీడలలో
# గోల్డ్ మెడల్ సాధించిన మల్లాపు శశాంక్



**పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :20** డోన్ పట్టణం శాంజో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న మల్లాపు శశాంక్ ఇటీవల కాలంలో జాతీయ క్రీడలకు ఎంపికై జమ్మూ కాశ్మీర్ లో జరిగిన జాతీయ క్రీడలో పాల్గొన్నా శశాంక్ రామన్న , సునీత ల యొక్క చిన్న కుమారుడైన మల్లాపు శశాంక్ 2024-25 వ విద్యా సంవత్సరం నంద్యాలలో జరిగిన 68 వ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలు అండర్ 14 విభాగంలో జట్టు తరఫున గోల్డ్ మెడల్ , వ్యక్తిగత విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించాడు , 2023-24 వ సంవత్సరం లో కూడా 67 వ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలు అండర్ 14 విభాగంలో జట్టు తరఫున గోల్డ్ మెడల్ సాధించాడు. ఇలాగే భవిష్యత్తులో కూడా మరేన్నో పథకాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సంజుస్కూల్ హెచ్ఎం నిషా ఫిలిప్, పిడి లక్ష్మీనారాయణ, స్కూల్ పి ఈ టి రాజేష్ , సరస్వతి స్కూల్ యజమానంయజమానం సంతోషం వ్యక్తపరిచారు.

# రైతాంగ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు
# నవంబర్ 26 న జరిగే మహా ప్రదర్శనలో పాల్గొని జయ ప్రధం చేయండి.







**బేతంచెర్ల నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్.**

ఎపి.రైతుసంఘం, సీఐటీయు మండల కమిటీల ఆధ్వర్యంలోకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ, వ్యవసాయ, కార్మికుల సమస్యలను పరిష్కరించుటలో విఫలమయ్యాయి. అందుకొరకై రైతు, వ్యవసాయ, కార్మికుల సమస్యలను పరిష్కరించుకొనుటకు ఈ ప్రభుత్వాలను హెచ్చరించుటకై నవంబర్ 26న నంద్యాల పట్టణంలో నిర్వహించుతున్న మహా ప్రదర్శన లో రైతులు వ్యవసాయ కూలీలు, కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయుదురని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు వై. ఎల్లయ్య రంగాపురం గ్రామము శ్రీ మద్దిలేటీ స్వామి ముఖాద్వారందగ్గర ఆటో ప్రచార జాతను జెండా ఊపి ప్రారంభించారు.

,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు, సీఐటీయు మండల కార్యదర్శి ఎస్.రహం తుల్లా ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమంనిర్వహించారు.ఇందులో భాగంగా రైతుసంఘం మండల కార్యదర్శి పి. రావుమమోహన్ ఆధ్వర్యంలో అంబాపురం గ్రామంలో, ఆటో ప్రచార జాతాను, గ్రామ రైతులు, మహిళలు ఆహ్వానించి,ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు ఈ ప్రచార జాతాలో రైతు సంఘం మండల నాయకులు మధుశేఖర్,నీలి వెంకట కృష్ణారెడ్డి( కిష్టన్న ), బి. వెంకట సుబ్బయ్య, పక్కిర తిమ్మయ్య,, మల్లిఖార్జున,అబ్దుల్లా, వెంకటేష్,రైతులు కార్మికులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 20. పల్లె వెలుగు న్యూస్** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నంద్యాల జిల్లాలో "సేఫ్ ఇండియా" కార్యక్రమం సందర్భంగా, నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, ట్రాఫిక్ సీఐ బి. మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో రామనాథ రెడ్డి నగర్ వున్న చైతన్య స్కూల్ యాజమాన్యం సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమం ప్రధాన నినాదంగా యూనిటెడ్ ఫర్ రోడ్ సఫెటీ ఏ కమ్యూనిటీ ప్రీరిటీ ని ఎంచుకున్నారు. ఈ కార్యక్రమంలో, ట్రాఫిక్ సీఐ బి. మల్లికార్జున గుప్తా విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సీట్ బెల్ట్ ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని వివరించారు, మరియు వారు వారి తల్లితండ్రులకు మరియు ప్రజలకు తెలియచెయ్యవలసిన బాద్యత అని వారికి వివరించడము జరిగినది.



# ఎస్సీ,ఎస్టీ చట్టాలపై పాస్కో చట్టాలపై అవగాహన






**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్.** :రాష్ట్ర వ్యాప్తంగా ఏపీ సీఐడీ అడిషనల్ డీజీపీ డాక్టర్ రవిశంకర్ అయ్యనార్ నేత్రత్వంలో బుధవారం ఉదయం 10.00 గంటల కు నంద్యాల జిల్లా గడివేముల మండలం, గడివేముల గ్రామం ఏపీ మోడల్ స్కూల్ నందు ,కర్నూల్ సీఐడీ రీజినల్ ఆఫీస్ అర్ ఓ డిఎస్పీ వాయుద్ భాష, నంద్యాల డిఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలోఎస్సీ ఎస్టీ పాస్కో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమం నందు జిల్లా అధికారులు పోలీస్ అధికారులు విజిలెన్స్ కమిటీ సభ్యులు హాజరై సదస్సు ఎస్సీ,ఎస్టీ చట్టాల పై ప్రసంగించి, ఏదైనా అనుకునే సంఘటన జరిగినప్పుడు చట్ట ప్రకారం ఎలా రక్షణ పొందాలి అని విద్యార్థులకు, ప్రజలకు చట్టాల పై అవగాహన కలిగించినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీమతి చింతామణి , సీఐడీ డిఎస్పి వాహీద్ భాషా నంద్యాల డిఎస్పి శ్రీనివాసరెడ్డి ఎంపిడిఓ వాసుదేవ గుప్తా , తాసిల్దార్ వెంకటరమణ , సీఐడీ ఇన్స్పెక్టర్ శ్రీధర్ పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శైలజ , ప్రజలు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా చిన్నవీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం తో గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.



## -చిన్నవీధి వ్యాపారస్తుల జీవనోపాధికి రక్షణ కల్పించాలి
## -పట్టణ వెండింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి: గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్.** నంద్యాల జిల్లా చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం స్థానిక మధుమణి సమావేశ భవనంలో జరిగిన సమావేశంలో ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ గు(రాల రవికృష్ణ,గౌరవ సలహాదారుగా న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు, అధ్యక్షులుగా మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శిగా చిన్న మాతంగి ఉమా మహేష్, కోఆర్డినేటర్స్ గా ఆకుమళ్ళ రమేష్,శివరాం రెడ్డి, ఉపాధ్యక్షులుగా అజీజ్ ఖాన్, మద్దినేని వెంకటరమణ, కోశాధికారిగా ఎస్.ఎ.అలీమ్, సంయుక్త కార్యదర్శులుగా షేక్ ఖాజా హుస్సేన్, పిచ్చిక లోకేష్, మహబూబ్ బాషా (మున్నా), బాణాల వెంకటేశ్వర్లు ఆచారి, కార్యవర్గ సభ్యులుగా శివ ఆచారి, షేక్ పాంషావలి, గద్వాల బ్రహ్మయ్య, నిమ్మకాయల మహబూబ్ బాషా, పోతురాజు సంధ్యారాణి, గఫార్, వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్, దూదేకుల మస్తాన్,వడ్డే నాగరాజు, టి.వెంకటరమణ, వడ్డే పెద్దయ్య ఎన్నుకోబడ్డారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శి మాతంగి చిన్న ఉమా మహేష్ మాట్లాడుతూ చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమం కోసం, వారి హక్కులు కాపాడడం కోసం ఈ సంఘం కృషి చేస్తుందని ప్రకటించారు.2014 కేంద్ర వీధి వ్యాపారస్తుల జీవనోపాధి రక్షణ చట్టం స్ఫూర్తితో పనిచేస్తామని అన్నారు. ఈ చట్టం ప్రకారం ప్రతి పట్టణంలో పురపాలక,ట్రాఫిక్ పోలీస్, ప్రజా ప్రతినిధులు,వీధి వ్యాపారస్తుల ప్రతినిధులతో టౌన్ వెండింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ వెండింగ్ కమిటీ ద్వారా మెప్మా ఆధ్వర్యంలో వీధి వ్యాపారస్తుల సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు.పట్టణ కూడళ్లలో వెండింగ్ జోన్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల నిత్యజీవితంలో చిన్న,వీధి వ్యాపారస్తులు ఒక అంతర్భాగం అన్నారు.అదే సమయంలో చిన్న,వీధి వ్యాపారులు ప్రజలకు,ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగించకుండా వ్యాపారాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు.వీధి వ్యాపారస్తులు జీవనోపాధి కోల్పోకుండా సహకరిస్తున్న మంత్రి ఎన్.ఎం. డి.ఫరూక్,పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరిలకు సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రక్రియ షురూ




ఏపీలో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం ప్రక్రియ ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా గళంలో ఇచ్చిన హామీ మేరకు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ప్రభుత్వం

పేర్కొంది. ఈ మేరకు సీఎం కార్యాలయం నుంచి న్యాయ శాఖకు వచ్చిన లేఖతో ప్రక్రియను న్యాయశాఖ మొదలు పెట్టింది. బెంచ్ ఏర్పాటుకు సంబంధించి హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్కు న్యాయశాఖ కార్యదర్శి సునీత లేఖ రాశారు.

## గడిగరేవుల గ్రామంలో పొలం పిలుస్తుంది



**పల్లె వెలుగు న్యూస్** గడివేముల మండలంలోని గడిగరేవుల మరియు తిరుపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో రబి 2024 నుంచి పంటల బీమాను రైతులే స్వయంగా ప్రీమియం పంటల వారీగా చెల్లించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఒక ఎకరానికి శనగపప్పుకు 84 రూపాయలు , వరికి 126 , జొన్నకు 59 , మినుముకు 48 , వేరుశనగకు 64 ,ఉల్లిగడ్డకు 90 రూపాయలు. రైతు ప్రీమియం స్వయంగా చెల్లించి పంటల బీమా సౌకర్యాన్ని పొందవలసి ఉంటుంది.చివరి తేదీ డిసెంబర్ 15వ తారీకు. అదే విధంగా రబి 2024 ఈ పంట కార్యక్రమం ప్రారంభమైంది కాబట్టి రైతు సోదరులందరూ మండలంలో వేసినటువంటి వివిధ పంటలకు సంబంధించి పంట నమోదును ఉపయోగించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. ఇందుకు జతపరచవలసిన పత్రాలు : ఆధార్ కార్డు, వన్ బి, లేదా పాస్ పుస్తకం జిరాక్స్ బ్యాంకు అకౌంట్ నెంబరు, ఫోన్ నెంబర్ , వివిధ సర్వే నంబర్లులో వేసినటువంటి పంటలను దానికి ఎదురుగా రాసి సంతకం చేసి రబీ పంట సాగు వివరాలు సంతకం చేసి రైతు సేవా కేంద్రంలో ఇవ్వవలసి ఉంటుంది అని తెలియజేయడం జరిగింది.




## మరుగుదొడ్డి వాడుదాం... ఆత్మగౌరాన్ని కాపాడుకుందాం



**జూపాడుబంగ్లా నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** మరుగుదొడ్లను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఎంపీపీ సువర్ణమ్మ కోరారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో విద్యార్థులు స్వయం సహాయక సంఘాలు సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీడీవో నూర్జహాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా కాపాడుకోవాలని ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని పాటించాలన్నారు. ఆరుడబ్ల్యూఎస్ నాగేంద్ర మాట్లాడుతూ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం లో భాగంగా హమారా - సౌచాలమ్- హమారా సమ్మాన్ నినాదంతో ప్రచారాన్ని డిసెంబర్ 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మరుగుదొడ్డి ఆత్మగౌరానికి చిహ్నమని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ తిప్పన్న, ఏపీఎం అంబమ్మ, సచివాలయ సిబ్బంది, సీసీలు, జి.గాంధీ, బి నాగేశ్వరరావు, డి.దేవపాల్ జి.నాగేశ్వరరావు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డులకు శారీరిక దారుఢ్యం పై ప్రత్యేక శిక్షణ

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం పోలీస్ పెరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు నంద్యాల జిల్లా హోంగార్డ్స్ ఇన్చార్జి ఆర్ ఐ నాగభూషణం ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సర్కిల్ పరిధిలోని హోంగార్డులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్ ఐ నాగభూషణం మాట్లాడుతూ క్రమశిక్షణలో భాగంగా సర్కిల్ పరిధి లో పనిచేస్తున్న హోంగార్డులకు పెరేడ్ నిర్వహించారు.



# హంద్రీ నీవా నీటితో 68 చెరువులను నింపేందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలి

### పదవ తరగతి విద్యార్థుల కోసం వర్చువల్ తరగతులను వెంటనే ప్రారంభించాలి
### హాస్టల్స్ లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
### ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలి
### నాబార్డ్ ద్వారా రూరల్ మార్ట్ లు, రూరల్ హాట్ లను ఏర్పాటు చేయాలి
### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** ...హంద్రీనీవా నీటితో 68 చెరువులను నింపేందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు.

విజయవాడ లో ముఖ్యమంత్రి గారు నిర్వహించిన కలెక్టర్ల సదస్సు లో చర్చించిన అంశాలపై వివిధ శాఖలు తీసుకున్న చర్యలపై కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు..35 శాఖల అంశాలను సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు

పలు అంశాల సమీక్షలో భాగంగా కలెక్టర్ హంద్రీనీవా నీటితో 68 చెరువులు నింపే కార్యక్రమం ప్రగతిని గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు..ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో 42 చెరువులను నింపాల్సి ఉందని, 10 ట్యాంకులను నింపడం జరిగిందని, మరో 13 ట్యాంకులు నింపే ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వివరించారు..చెరువుల నుండి నీటిని ఎందుకు వదలడం లేదని కలెక్టర్ ఆరా తీయగా, నిర్వహణ సిబ్బంది లేరని, ఇందుకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ వెంటనే జల వనరుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ తో ఫోన్ లో మాట్లాడారు.. పైప్ లైన్ల నిర్వహణ సిబ్బంది కోసం నిధులు విడుదల చేయాలని కలెక్టర్ స్పెషల్ సిఎస్ ను కోరారు..చెరువుల నుండి నీటి విడుదల కు చర్యలు తీసుకోవాలని, నిధులు మంజూరు చేసేంత వరకు ఆయా ప్రాంతాల్లో పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వోల ఆధ్వర్యంలో పైప్ లైన్ల పర్యవేక్షణ, నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జల వనరుల శాఖ ఎస్ ఈని ఆదేశించారు.. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపే కార్యక్రమం కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే ఓ అండ్ ఎం కింద చేపట్టాల్సిన పనులను కూడా త్వరితగతిన మొదలు పెట్టాలన్నారు.. పుచ్చకాయల మడలో వాటర్ పైప్ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

పదవ తరగతి విద్యార్థుల కోసం వర్చువల్ తరగతులను వెంటనే ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈఓ ను ఆదేశించారు.. తొలుత పైలెట్ ప్రాజెక్టులో భాగంగా కొన్ని పాఠశాలల విద్యార్థులకు వర్చువల్ తరగతులను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్స్ కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు. యూట్యూబ్ లింక్ కూడా క్రియేట్ చేసి, తద్వారా కూడా విద్యార్థులకు పాఠాల బోధన అందే విధంగా చూడాలని, దీంతో పాటు వెబెక్స్ ఇంటరాక్షన్ కూడా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. వేగవంతంగా తరగతులను ప్రారంభించేలా ఈ అంశాన్ని పర్యవేక్షించాలని కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణిని ఆదేశించారు. అపార్ ఐడి జనరేషన్ పై ప్రతి రోజు ఎం ఈ ఓ లు,హెడ్ మాస్టర్లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు.

తొలి దశలో అన్ని ప్రీ మెట్రిక్ హాస్టల్స్ లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు..ఇంటర్నెట్ సౌకర్యం, ఒక టివి ని కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..హాస్టల్ ట్యూటర్ల ద్వారా హాస్టల్ విద్యార్థులకు కంప్యూటర్ విద్యకు సంబంధించిన బేసిక్ అంశాలను నేర్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు..కంప్యూటర్ల ఏర్పాటుకు బ్యాంకర్ల ద్వారా సీఎస్సార్ నిధులను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు..

అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.. హాస్టళ్ల మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని బీసీ సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ ఫోన్ లో మాట్లాడారు..హాస్టళ్ల పర్యవేక్షణ కు నియమించిన హాస్టల్ ఇన్స్పెక్షన్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు..బ్యాంకర్లు ముద్ర రుణాల మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు..

ఏపీఐఐసి కి సంబంధించి భూసేకరణ, మ్యూటేషన్లను పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ను ఆదేశించారు.. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా కోసం ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పరిశ్రమల శాఖకు సంబంధించి భూముల వివరాలు, రోడ్ కనెక్టివిటీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎలక్ట్రిసిటీ,నీటి లభ్యత తదితర అంశాలపై పూర్తిస్థాయి నివేదికను అందజేయాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారిని ఆదేశించారు...

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.. రసాయనిక ఎరువులకు సబ్సిడీ మంజూరు చేస్తున్న విధంగా ప్రకృతి వ్యవసాయానికి ఉపయోగించే ఎరువులకు కూడా సబ్సిడీ అందించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.జిల్లాలో వ్యవసాయంలో డ్రోన్ ల వాడకం పై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.

అనంతపురం జిల్లాలో మాదిరిగా కర్నూలు జిల్లాను కూడా హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. పండ్ల తోటల విస్తరణను పెంచే విధంగా, ఆయిల్ పామ్ సాగు విస్తరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో పాడి పరిశ్రమ ను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 1000 ఎకరాల్లో గడ్డి పెంపకానికి త్వరితగతిన రైతులను గుర్తించి, గడ్డి పెంపకానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా గొర్రెల యూనిట్ల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

సూక్ష్మ సేద్యం ద్వారా డ్రిప్ పరికరాల మంజూరు నెమ్మదిగా జరుగు తోందని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఏపీ ఎం ఐ పి పిడి ని ఆదేశించారు..పతికొండలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు కు సంబంధించి ఉన్నతాధికారులతో చర్చించే అంశంపై ఫైల్ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు..

నాబార్డ్ ద్వారా రూరల్ మార్ట్ లు, రూరల్ హాట్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ చేనేత శాఖ ఏడి, డి ఆర్ డి ఎ పిడి లను ఆదేశించారు.. వీటి ఏర్పాటుకు నాబార్డ్ ద్వారా 7 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసే అవకాశం ఉందని, పంచాయతీలు, మునిసిపాలిటీలలో వీటిని ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి గుర్తించిన 100 లోకేషన్లలో సోలార్ ప్లాంట్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నెడ్ క్యాప్ అధికారులను ఆదేశించారు..పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, డ్వామా, వైద్య ఆరోగ్యం, ఆర్ డబ్ల్యు ఎస్, ఎక్సైజ్,మైన్స్ తదితర శాఖల కార్యక్రమాల అమలుపై కూడా కలెక్టర్ సమీక్షించారు..

సమావేశం లో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## వ్యాస రచన పోటిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం






**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** . జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బుధవారం జిల్లా న్యాయ సేవ సదన్ నందు నిర్వహించిన "అంతర్జాతీయ బాలల దినోత్సవానికి" ముఖ్య అతిధిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ శ్రీ జి.కబర్ధి హాజరయ్యారు. బాలల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం రోజు నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న హై స్కూల్ 8,9,10వ తరగతి విద్యార్థులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ శ్రీ జి.కబర్ధి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి , ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు శ్రీ వెంకట హరినాథ్, చీఫ్ లీగల్ అయిడ్ డిఫేన్స్ కౌన్సెల్ యస్.మనోహర్, డిప్యూటీ డి.ఈ.ఓ హనుమంత రావు చేతులమీదగా, ప్రథమ బహుమతి సాయి లిఖిత ద్వితీయ బహుమతి సుహృతి ఎ.పి.జె. అబ్దుల్ కలాం హై స్కూల్, తృతీయ బహుమతి నిర్మల జ్యోతి ఇందిరా గాంధీ మునిసిపల్ హై స్కూల్, ప్రోత్సాహక బహుమతులు, సర్టిఫికేట్లు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సంబందిత పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వి వో ఏల మూడు సంవత్సరాల కాల పరిమితి రద్దు చేయాలి






**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 20 .పల్లె వెలుగు న్యూస్** వి వో ఎలా మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ వెలుగు వి వో ఏ (యానిమేటర్ల) ఉద్యోగుల సంఘం సీఐటీయూ రాష్ట్ర కమిటీ నంద్యాల పట్టణంలోని నూనెపల్లె బ్రిడ్జి నుండి భారీ ర్యాలీ గా నంద్యాల పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దాదాపు గంటసేపు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాకు ఏపీ వివోఏల సంఘం జిల్లా అధ్యక్షులు కే, సోమన్న అధ్యక్షతన జరిగిన ధర్నాకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వీ,యేసు రత్నం ఏపీ వెలుగు వివో ఏ యానిమేటర్ల సంఘం రాష్ట్ర కోశాధికారి ఏ, తిరుపతయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి వీ, బాల వెంకట్ శివరాం లు వి వో ఏ లా మూడు సంవత్సరాల కాల పరిమితి రద్దు చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని బకాయి పడ్డ వేత్తనాలు వెంటనే చెల్లించాలని, అక్రమంగా తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్రంలో 28 వేల మంది వి వో ఏలు పొదుపు సంఘాల మహిళలకు సేవలు అందిస్తున్నారని గత వైఎస్ఆర్ ప్రభుత్వం మూడుసంవత్స రాలు వివో ఏ గా తొలగించి వారిని వెంటనే తీసుకోవాలని 2019 నవంబర్లో జారీ చేశారని కాల పరిమితి సర్కులర్ రద్దు కోసం ఉద్యోగ భద్రత కోసం పాలసీ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం పేరుతో తొలగింపులు సాధనకై ఆందోళన దగ్గరికి మీ న్యాయమైన న్యాయమైన డిమాండ్లు డిమాండ్లు పరిష్కరిస్తామని వేతనాలు పెంచుతమని చెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ జిల్లాలో వి వో ఏ లను దాదాపు 200 మందిని తొలగించారని ఎన్నో సంవత్సరాలుగా సేవలం దిస్తున్న వివోఏ లను తొలగించడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు చేతనైతే కొత్త ఉద్యోగాలు సృష్టించుకోవాలని ఉన్నవాళ్లను అక్రమ తొలగింపులకు గురి చేయడం వల్ల డోన్ మండలంలో కొత్త బురుజు గ్రామంలో వెంకట్రామిరెడ్డి అనే వివో ఏ రాజకీయ వత్తులతో నువ్వు ఉద్యోగం మానుకో మా వాళ్ళు ఎక్కుతారు అని చెప్పడం వల్ల భాగోద్వేగానికి గురి అయి స్టాక్ వచ్చి చనిపోయాడని ఆ కుటుంబాన్ని ఎవరు కాపాడుతారని వారు అన్నారు.వెంకట్రాంరెడ్డి చనిపోవడానికి కారణమైన ఈ జిల్లాలోని వెలుగు అధికారులేనని అన్నారు .వెలుగు మరియు రాజకీయ నాయకులలే బాధ్యత వహించా లన్నారు .ఇప్పటికైనా రాజకీయ వేధింపులు అక్రమ తొలగిం పులు ఆపాలని అక్రమంగా తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని లేకపోతే సిఐటియు ఏపీ వెలుగు యానిమేటెడ్ ఉద్యోగుల సంఘం సిఐడియూ గా ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు ఏపీ వెలుగు యానిమేటర్ల సంఘం జిల్లా నాయకులు జిల్లా నాయకులు శంకరయ్య, నాగవర్ధన్, లక్ష్మీనారాయణ, గుండాలయ్య మధుశేఖర్, వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, మునిస్వామి, రమణ, లక్ష్మయ్య, శ్రీనివాసులు నాయకత్వం వహించారు ఈ కార్య క్రమంలో జిల్లా వ్యాప్తంగా 500 మంది విఓఏ పాల్గొన్నారు.అనంతరం నంద్యాల డిఆర్ఓ శ్రీ రామ్ నాయక్ కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మెన్ శ్రీ మౌలానా ముష్తాక్ అహ్మద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాజంపేట ముస్లిం నేతలు,




**నంద్యాల బ్యూరో : నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** కూటమి ప్రభుత్వం ముస్లింలకు సముచిత స్థానాన్ని కలిపించి శ్రీ మౌలానా ముష్తాక్ అహ్మద్ ని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా నంద్యాలలోని ఆయన కార్యాలయంలో ఘనంగా సత్కరించడం జరిగింది,

కష్టపడి అంకితభావంతో పనిచేసిన వారిని తెలుగుదేశం పార్టీ గుర్తిస్తుందనేదానికి నిదర్శనమే మౌలానా ముష్తాక్ అహ్మద్ కి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ పదవి రావడం,ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి అబూబకర్ మండెం,పట్టణ మైనారిటీ సెల్ ప్రధానకార్యదర్శి ఎస్.కె. కరీం,సీనియర్ నాయకులు 152బూత్ కన్వీనర్ అష్రఫ్ ఖాన్,జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ అబ్దుల్ వాహిద్ పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ ను కలిసిన జక్రియ కొత్తపేట బ్రదర్స్

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిరివెళ్ల టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జక్రియ కొత్తపేట బ్రదర్స్ బుధవారం టిడిపి సీనియర్ నాయకుడు భార్గవరామ్ కలిసి పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా సిరివెళ్ల మండల సంబంధించి పలు విషయాలపై మాట్లాడారు



# నాటుసార పట్టివేత.. వ్యక్తి అరెస్ట్.

**15 లీటర్ల నాటసార స్వాధీనం**
**. సైకిల్ సీజ్.**
**ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు.**

నందికొట్కూరు నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్ నందికొట్కూరు పట్టణంలో నీలి షికారి పేటలో బుధవారం నాటు సారా విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు, ఎస్సై జప్రుల తమ సిబ్బందితో పోలీస్ దాడులు కొనసాగించారు. ఈ దాడుల్లో నాటు సారా విక్రయిస్తున్న షికారి ఇశ్రామ్ (59) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 15 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు సిఐ రామాంజనేయులు తెలిపారు. నాటు సారా తయారుచేసిన విక్రయించిన అలాంటి వారిపట్ల చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లోహెడ్ కానిస్టేబుల్ పద్మనాభం , శంకర్ నాయక్, కానిస్టేబుల్స్ సుధీర్, శివన్న, మధు ప్రసాద్, శ్వేతా రాణి పాల్గొన్నారు.



## శ్రీశైలం నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించండి,

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు విన్నవించుకున్న ఎమ్మెల్యే బుడ్డా,**



ఆత్మకూరు నవంబర్20పల్లె వెలుగు న్యూస్ వైసిపి పాలనతో అస్తవ్యస్తంగా మారిన శ్రీశైలం నియోజకవర్గం నియోజకవర్గ ప్రజల సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు విన్నవించుకున్నారు, అసెంబ్లీ సమావేశంలో భాగంగా విజయవాడకు చేరుకున్న ఎమ్మెల్యే బుడ్డ బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై వివరిస్తూ విన్నవించుకున్నారు,

ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ ఏళ్ల నాటి ఆత్మకూరు ప్రాంత ప్రజలు చిరకాలవంచ సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి సాగునీటిని అందించిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు, ఈ విషయంపై గతంలో అడిగిన వెంటనే నిధులు కేటాయించి సిద్ధాపురం పథకాన్ని పూర్తిచేసి రైతుల బతుకుల్లో వెలుగులు నింపారన్నారు, అయితే వైసిపి ఐదేళ్ల పాలనలో సిద్ధాపురం ఎత్తిపోతులతో పాటు శ్రీశైలం నియోజకవర్గం సంక్షేమభివృద్ధి కుంటూ పడడంతో పాటు అస్తవ్యస్తంగా మారిందని అన్నారు, అభివృద్ధి అంటూ జరగాలంటే అది కేవలం టిడిపి ప్రభుత్వంతోనేనని సాధ్యమని ప్రజల్లో ఉన్న గొప్ప నమ్మకం అని అన్నారు, బాబు నాయకత్వంలో నియోజకవర్గ స్థితిగతులను చక్కపరిచి అభివృద్ధి పథ%శీ% లో నడిపించాలన్నదే నా ధ్యేయమని అందుకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రికి విన్నవించడంతో సానుకూలంగా స్పందించారని అన్నారు,

# విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు : బిసి రాజారెడ్డి





**విద్యార్థులు గ్రంథాలయానికి వెళ్లడం అలవాటుగా మార్చుకోవాలి ..**
**ప్రతిఒక్కరూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి ..**
**57వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలకు హాజరైన బిసి రాజారెడ్డి ...**

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ బి సి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణంలోని గ్రంథాలయం నందు 57వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలకు బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 57వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రంథాలయ అధికారి బషీర్ అహ్మద్ జలాల్ ఆధ్వర్యంలో ముగింపు వేడుకల్లో భాగంగా డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం సంతోషకర విషయమైనా రానురాను గ్రంథాలయాలకు వచ్చేవారు కరువు అవుతుండడం బాధాకరమన్నారు. గ్రంథాలయాలు జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలని, విద్యార్థిని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు గ్రంథాలయాల్లో ఎన్నో రకాల పుస్తకాలు దినపత్రికలు ఉంటాయని వాటి ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం ఉంటుందన్నారు విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి రావడం ఒక అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు పట్టుదలతో ముందుకెళ్తే విజయం వారి సొంతమవుతుంది అన్నారు ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు పిల్లలను ఎంతో గారాబం చేస్తూ కష్టమంటే ఏమిటో తెలియకుండా పెంచుతుండడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు పిల్లలకు చిన్నప్పటినుండి కష్టసుఖాలను అలవాటు చేయాలన్నారు. ముఖ్యంగా నేటి పిల్లలు సెల్ఫోన్లకు బానిసలు అవుతున్నారని వాటికి దూరంగా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. విద్యార్థులు కూడా తల్లిదండ్రులు గురువులు మాటలు గౌరవించాలన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం , మోక్ష గుండా విశ్వేశ్వరయ్య లాంటి ఎంతోమంది మేధావులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. గ్రంథాలయాల వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బిసి రాజారెడ్డి చేతుల మీదుగా మేమంటోళ్లను అందజేశారు.




## ఉన్నతి ద్వారా ఉపాధి కూలీల కుటుంబాలకు జీవనోపాధి



కొత్తపల్లి: నవంబర్ 20పల్లె వెలుగు న్యూస్ ఉన్నతి పథకం ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకంలోని కుటుంబాలకు జీవనోపాధి కల్గిస్తామని ఏపీఓ హరికృష్ణ సూచించారు. బుధవారం స్థానిక ఎన్ఆర్ఆజీఎస్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతి పథకం ద్వారా ఉపాధిలో హామీ పథకంలో 100 పనిదినాలు పూర్తియిన కుటుంబంలో ఒకరికి శిక్షణ ఇచ్చి జీవనోపాధి కల్పిస్తామన్నారు. మాడునెలలో శిక్షణలో శిక్షణ పొందే వ్యక్తికి రోజు వేతనం రూ.300 ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలో ఎన్ని కుటుంబాలు 100 పనిదినాలను పూర్తి చేసుకున్నాయో గుర్తించాలన్నారు. అదేవిధంగా లేబర్రిపోర్టు పక్కాగా ఉండాలన్నారు. రూఫ్మర్వేషింగ్ త్వరలో పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా హర్టికల్చర్ ద్వారా రైతులు నాటిన మొక్కలు ఎన్ని ఉన్నాయో, ఎన్ని చనిపోయాయో సర్వేబుల్ క్యాప్చర్ చేయాలని వివరించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ రాజునాయక్,ఈసీ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి.



నందికొట్కూరు నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్ నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా వెలిసిన వెంచర్లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం పట్టణానికి చెందిన రుస్తుంబేగ్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బేబీకి వినతి పత్రం అందజేశారు. అక్రమ వెంచర్ల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని అలాంటి వెంచర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన కమిషనర్ కు సూచించారు. అక్రమ వెంచర్లను గుర్తించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

**23న రెడ్ క్రాస్ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా రావాలని బిసి ఇంద్రారెడ్డి ని ఆహ్వానించిన రెడ్ క్రాస్**

ఈనెల 23న కాత్యాయని మెడికల్ స్టోర్ ఆవరణంలో రెడ్ క్రాస్ ఉచిత వైద్య శిబిరాన్ని , శ్రీ కాత్యాయని మెడికల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించవలసిందిగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నివాసంలో బీసీ ఇంద్రారెడ్డిని ఆహ్వానించిన

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల వైస్ చైర్మన్ మారుతి కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, బనగానపల్లె సబ్ బ్రాంచ్ కన్వీనర్ సైఫుల్ల . ఆహ్వానం మేరకు బీసీ ఇందిరా రెడ్డి హాజరవుతున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తెలిపారు.



## గణిత టి.యల్.యమ్. ను ఆవిష్కరించిన మైనారిటి ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్





నంద్యాల ప్రతినిధి. నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్ ):ఆంధ్రప్రదేశ్ మైనారిటి ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ గౌరవనీయులైన మౌలానా ముస్తాక్ అహ్మద్ ని మర్యాదపూర్వకం గా కలిసి దుశ్శాలవతో సన్మానం చేసిన రూట (రియాసతి ఉర్దూ టీచర్స్ అసోసియేషన్) నంద్యాల జిల్లా సభ్యులు కలిశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గౌరవనీయులైన మౌలానా ముస్తాక్ అహ్మద్ చేతుల మీదుగా గణిత టి.యల్.యమ్. ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో రూటా నాయకులు అబ్దుల్ కలాం,మోహమ్మద్ హనీఫ్, అఫ్జల్ బాషా,డి.యం.డి.యునూస్, మహబూబ్ బాషా, కె.కలిముల్లా, అబిద్ జిక్రియా అలి ఖాన్, రాష్ట్ర నాయకులు యం.వి.జమాన్, దస్తగిర్ బాషా, జాని బాషా,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## 57 వ జాతీయ గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు



వెలుగోడు నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్ వెలుగోడు శాఖా గ్రంథాలయం నందు ఈరోజు కార్యక్రమం నందు అతిథులుగా మండల ఎమ్మార్వో గారు, ఎంపీడీవో గారు, రిటైర్డ్ గ్రంథాలయాధికారి రాఘవ రెడ్డి గారు, డాక్టర్ పద్మావతమ్మ గారు, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం గారు, అమీర్ హంజా, గారు మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ఇవ్వడమైనది, ఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి ఎన్ వి సుమలత ఆధ్వర్యంలో నిర్వహించడమైనది




## ఆత్మకూరులో రెచ్చిపోతున్న సెల్ ఫోన్ దొంగలు,

ఆత్మకూరు నవంబర్ 20పల్లె వెలుగు న్యూస్ ఆత్మకూరు పట్టణంతో పాటు పరిసరాల ప్రాంతంలో సెల్ ఫోన్.దొంగలురెచ్చిపోతున్నారు, ప్రత్యేకంగా ఓ వ్యక్తిని టార్గెట్ చేసి మాటు వేసి సెల్ ఫోన్లు దొంగలిస్తున్నారు, బైక్ పై వెళుతూ కిందపడుతున్నట్లుగా ఏదో సోస వచ్చి కింద పడినట్లుగా నటిస్తూ రద్దీగా ఉన్న సమయంలో సాయం చేసేందుకు వచ్చిన వ్యక్తుల నుంచి ఆర్టీసీ బస్సు ఇతర వాహనాలు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు సాయం చేస్తున్నట్లు నటిస్తూ వారికి తెలియకుండా వారి నుంచి సెల్ ఫోన్లు మాయం చేస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి, ఇదిలా ఉంటే పట్టణంలోని గౌడ్ సెంటర్ లో ఇద్దరు బైక్ పై వెళుతూ కిందపడుతున్నట్లుగా ఓవ్యక్తి నటించాడు, పక్కనే వెళ్తున్న మరో వ్యక్తి సాయం చేసేందుకు వెళ్లిన సమయంలో అతని వద్ద నుంచి సెల్ ఫోన్ కొట్టేశాడు, ఇది తెలియక వెళ్లిన వ్యక్తి కొద్దిసేపటికి సెల్ ఫోన్ లేకపోవడంతో లబోదిబో మంటూ పోలీసులను ఆశ్రయించిన సంఘటన చోటుచేసుకుంది, ఇద్దరు దొంగలు సెల్ ఫోన్ దొంగలించారని కాసేపటి తర్వాత తీసుకున్న వ్యక్తి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిసి పుటేజీలు చెక్ చేశారు, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పుట్టే జీల ఆధారంగా పోలీసులు దొంగలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు, ఏది ఏమైనా పట్టణంలో సెల్ ఫోన్ లతో పాటు చైన్ స్నాకర్లు ఆగడాలు మితిమీరడంతో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు,,



## విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**తిమ్మాపురం గ్రంథాలయంలో ముగిసిన 57వ గ్రంథాలయ వారోత్సవాలు**



మహానంది నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మహానంది ఎంపీడీవో మహబూబ్ దౌల పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.గ్రంథాలయాలలో మంచి పుస్తకాలు,కాంపిటీటివ్ పుస్తకాలు,ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.గ్రంథాలయాశాఖధికారి ఎం.రవిరాజు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు తిమ్మాపురం గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయన్నారు.వారోత్సవాలలో భాగంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంపీడీవో మహబూబ్ దౌల,ఈవోఆర్డి నాగేంద్ర బహుమతులు ప్రధానం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎన్.ఎస్.సుబ్బరాయుడు,లైబ్రరీయన్ తిమ్మప్ప,దూదేకుల చంద్రమౌళి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**తిమ్మాపురం గ్రామంలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ**



మహానంది నవంబర్ 20పల్లె వెలుగు న్యూస్ మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.కార్తీక బుధవారం పురస్కరించుకొని అయ్యప్ప దీక్షపరులు గురుస్వామి అశోక్ స్వామి ఆధ్వర్యంలో రామాలయంలో అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకం,హారతి పూజలు వైభవంగా నిర్వహించారు.పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# ఉపాధి హామీ పనుల్లో వేతనదారుల సంఖ్యను పెంచండి

**-ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 20 .పల్లె వెలుగు న్యూస్**):ఉపాధి హామీ పనుల్లో వేతనదారుల సంఖ్యను పెంచి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఏపీఓ, ఎంపిడిఓ లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాలు, ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జనార్దన్ రావు, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, ఈఈ హరిహర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద వేతనదారులకు పనులు కల్పించడంలో పగిడ్యాల, కొత్తపల్లి, ఆత్మకూరు, డోన్, బేతంచెర్ల తదితర మండలాలు పూర్తిగా వెనుకబడి ఉన్నాయని.... గ్రామాలకు వెళ్లి మోటివేట్ చేసి వేతన దారులకు పనులు కల్పించి వచ్చే వారానికి ప్రగతిని కనపర్చాలన్నారు. ప్రతి కుటుంబానికి వందరోజుల పని దినాలు కల్పించడంలో కూడా వెనుకబడి ఉన్నామన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కు సంబంధించి 2900 ఎకరాలకు కాను 2200 ఎకరాలు పూర్తి చేశారని మిగిలిన 700 ఎకరాలు పెండింగ్ లో వున్న మండలాలు వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామానికి రెండు చొప్పున ఫారం ఫాండ్స్, మండలానికి పది చొప్పున ఫిష్ ఫాండ్స్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలన్నారు. 850 పశువుల షెడ్ల నిర్మాణాలకు గాను 751 షెడ్లకు మాత్రమే పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేస్తే 327 షెడ్లు మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని మిగిలిన పశువుల షెడ్లు మూడు రోజుల్లో గ్రౌండింగ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తయిన




పనులకు మెటీరియల్ కాంపోనెంట్ కింద ఎక్స్పెండిచర్ బుక్ చేస్తే నిధులు విడుదలవుతాయన్నారు. ఉపాధి వేతన దారులకు సరాసరి వేతన రేటు పెరిగేలా పనులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అడిగితే తప్ప పనులు చేయలేని దృక్పథాన్ని మార్చుకొని నిర్దేశించిన లక్ష్యంపై దృష్టి సారించి ప్రగతి కనపరచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.లి

**ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి : జిల్లా కలెక్టర్**

ఇళ్ల నిర్మాణాల స్టేజ్ కన్వర్షన్, పూర్తి చేయడంలో వెనుకబడి ఉన్నామని హౌసింగ్ డీఈలు, ఏఈలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి గృహాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. 3862 గృహాలలో 3141 గృహాలు మాత్రమే పూర్తి చేశారని మిగిలిన గృహాలను వారం వారం స్టేజ్ కన్వర్షన్ కు తీసుకొస్తూ పూర్తి చేయాలన్నారు. దొర్నిపాడు, నంద్యాల, ఆత్మకూరు మండలాల్లో గృహ నిర్మాణాల్లో వెనుకబడి ఉన్నామన్నారు. మహానంది, మిడుతూరు, సిరివెళ్ల, వెలుగోడు మండలాల్లో 90 రోజుల హౌసింగ్ మ్యాండేస్ లో కూడా ఆశించిన మేర ప్రగతి లేదని క్షేత్రస్థాయిలో తిరిగి లబ్ధిదారులను మోటివేట్ చేస్తూ ప్రగతి తీసుకొస్తూ జిల్లాను మంచి స్థానంలో ఉంచాలని కలెక్టర్ హౌసింగ్ డిఈ, ఏఈ లను ఆదేశించారు.

## 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు.



**బేతంచెర్ల నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో,57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14నుండి 20 వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్య్రమంలో వ్యాస రచన పోటీ , కబడ్డీ,పరుగు పందెం,మరియు ముగ్గులు పోటీలను నిర్వహించడం జరిగింది. జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ అబ్రహం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఇందులో గ్రంథాలయ అధికారి ఈ.మదుశేఖర్ మాట్లాడుతూ, నూతనంగా నిర్మించిన డిజిటల్ గ్రంథాలయం గురించి తెలిపి, గ్రంథాలయం పై అవగాహన ఉండాలని చెప్పారు.ప్రతి ఒక్కరు కూడా గ్రంథాలయాలను ఉపయోగించు కోవాలని కొరడం జరిగింది.ఇందులో టీచర్స్ సావిత్రి,కాంతమ్మ,డ్రిల్ మాస్టర్ రంగనాయకులు ఈ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.



# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు

**శ్రీశైలం నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** లోకకల్యాణం కోసం దేవస్థానం సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది.

ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.

కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.

ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.

కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది.

తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.



## హిందూ ధర్మ రక్షణకు కలసికట్టుగా పోరాడుదాం

## హైందవ శంఖారావం సభను జయప్రదం చేద్దాం



**మహానంది నవంబర్ 20పల్లె వెలుగు న్యూస్** హిందూ ధర్మ రక్షణకు అందరం కలిసికట్టుగా పోరాడుదామని ఆర్ఎస్ఎస్ ప్రచారక్ రాము,విశ్వహిందూ పరిషత్ ప్రచారక్ కమ్మయ్య పేర్కొన్నారు.బుధవారం మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని శ్రీ అంకాల పరమేశ్వరి ఆలయంలో హైందవ శంఖారావం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేవాలయాల మనమే రక్షించుకుందామని అన్నారు.హిందూ దేవాలయాలలో అన్యమతస్తులు కాకుండా,హిందువులను మాత్రమే నియమించాలని అన్నారు. హిందూ దేవాలయాల రక్షణ,సమాజ సంరక్షణ కోసం విజయవాడలో 2025 జనవరి 5వ తేదీన నిర్వహించే హైందవ శంఖారావం సభకు లక్షలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలన్నారు.అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మహానంది ఖండ కార్యవాహ చిన్న కాశయ్య,ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి






**వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**వైద్యారోగ్య శాఖ అనుబంధ శాఖలు సమన్వయంతో పని చేయాలి**

**రాష్ట్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ర్యాంకింగ్ లో జిల్లా రెండో స్థానం**

**కడప చీఫ్ బ్యూరో, నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** గ్రామ స్థాయిలో వైద్యారోగ్య శాఖలోవైద్యాధికారులు,అనుబంధ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ.. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సూచించారు.

బుధవారం కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాలులో... ఆరోగ్యశ్రీ, అనుబంధ ఆస్పత్రుల ప్రభుత్వ, వైద్యులు ,పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వైద్యులతో ఆరోగ్య సూచికలు, వైద్య శాఖ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వైద్యాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని.. వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు.

జిల్లాలోని మొత్తం 51 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు రాబోవు మూడు నెలలకు ప్లాన్ అఫ్ యాక్షన్ ను తయారు చేసుకొని వచ్చే సమావేశంలో పి పి టి ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. అందులో ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రస్తుత స్టేటస్ ఓపి,ఐపి, డెలివరీలు, ఇమ్యూనైజేషన్ వంటి రోజువారి డేటాను పొందుపరచాలన్నారు. అలాగే ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రతి ఒక్క పీ.హెచ్.సి సెంటర్లోని వైద్యాధికారులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాలన్నారు. పీ.హెచ్.సి పరిధిలో ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు అందించేలా పనిచేయాలన్నారు. వైద్యాధికారులు క్రమం తప్పకుండా ప్రతిరోజు విదులకు హాజరవుతూ.. క్రింది స్థాయి సిబ్బందిని కూడా సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్లు,అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఉత్తమమైన మౌలిక వసతుల సదుపాయాలు కల్పించిందని ప్రతి ఒక్కరూ నిబద్ధతతో తమ కర్తవ్యాన్నినిర్వహించాలన్నారుఅలాగే ప్రైమరీ హెల్త్ సెంటర్స్ లోని వైద్యాధికారులు తమ కేంద్ర కార్యాలయంలో నివాసం ఉండివిధులునిర్వహించాలన్నారు.అలాగే అనిమియా ఎక్కువగా ఉన్న వేంపల్లి, పోరుమామిళ్ల, చాపాడు వంటి రీజియన్ల పై ప్రత్యేక దృష్టి సారించి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వారికి సకాలంలో పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. వైద్యాధికారులు సమయం కేటాయించి రక్త హీనతతో ఉన్న మహిళలు, చిన్నారుల వారి ఇళ్ళను విజిట్ చేసి ఆహార నియమాలపై అవగాహన కల్పించాలన్నారు.అలాగే సంవత్సరంలోపు చిన్నపిల్లలందరికి తప్పనిసరిగా వ్యాక్సినేషన్ వేయించి రిపోర్ట్స్ ను ఎప్పటికప్పుడు యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందే వైద్య సేవలు, వైద్యాధికారుల పనితీరు, ఆరోగ్య కేంద్రాల్లో ఓపి ల నమోదు సంఖ్యను పెంచేలా చూడాలన్నారు. ప్రణాళికా ప్రకారం సుఖ ప్రసవాలు ఇమ్యునైజేషన్ వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టడం, మాతృ, శిశు మరణాల సంఖ్యను తగ్గించడం, 104 వాహనాల షెడ్యూలు, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు,తదితర ఆరోగ్య సేవలపై వైద్యాధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఒపి, ఐపి,ల్యాబ్ టెస్టు, డెలివరీ వంటి ఆరోగ్య సేవలలో %గా% గ్రేడ్ సాధించి.. రాష్ట్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ర్యాంకింగ్ లో జిల్లా రెండో స్థానంలో నిలిచిందనితెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పర్ఫామెన్స్ ఇండికేటర్స్ లో మంచి ప్రతిభ చూపిన వైద్యాధికారులను జిల్లాకలెక్టర్అభినందించారు.సచివాలయ స్థాయి నుండి మండల స్థాయి వరకు కుడా వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు, డి ఐ ఓ హిమ దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్బాలంజనేయులు,డీసీహెచ్ఎస్ ఇన్చార్జి కరిముల్ల, జీజీహెచ్ ఇన్చార్జి సూపర్డెంట్ నూకరాజు, కడప డిప్యూటీ డిఎంహెచ్ఓ ఉమా మహేశ్వర రావు,బద్వేల్ డిప్యూటీ డిఎంహెచ్ఓమల్లేష్,పులివెందులడిప్యూటీఖాజామొయినుద్దీన్,జమ్మలమడుగు డిప్యూటీ డిఎంహెచ్ఓ శాంతి కళ, ప్రోగ్రాం ఆఫీసర్స్, పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

## దానాలలో కెల్లా అన్నదానం గొప్పది

**అహోబిలం దేవస్థానం ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్**



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలం లో శ్రీ రంగారావు గోష్టి వారి ఆధ్వర్యంలో రంగారావు భాగవతుని జన్మదినాన్ని పురస్కరించుకొని కార్తీకమాసంలో అన్న ప్రసాదాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అహోబిలం దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ కిడాంబి వేణుగోపాలన్ స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని అన్నదానం చేయడం వల్ల పుణ్యఫలం ఫలిస్తుందని ప్రధాన అర్చకులు వేణుగోపాల స్వామి తెలిపారు. ఈ సందర్భంగాఅహోబిలం పుణ్యక్షేత్రం లో నృసింహ భక్తులకు 1008 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆళ్లగడ్డ పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో 300 మందికి , అలాగే అనాధఆశ్రమం స్ఫూర్తి మదర్ హోం నందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారావు గోష్టి సోదరుడు పెనుమర్తి ప్రసాదరావు ఆయన సతీమణి వాణి మరియు రంగారావు గోష్టి సభ్యులు విద్యుత్ శాఖ ఏడి రవికాంత్ చౌదరి సతీమణి హిమబిందు మరియు ఉప్పల ప్రసాదు, మల్లె వీరచంద్ర ,శేషు నాయక్ రామకృష్ణ, మురళి, పాల్గొన్నారు.

## నంద్యాల యాదవ కార్తీక వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 20 . పల్లె వెలుగు న్యూస**):నంద్యాల జిల్లా పద్మావతి నగర్ లో వెలసిన శ్రీ కృష్ణ భగవాన్ మందిరం నందు మొట్టమొదటిసారిగా యాదవ కార్తీక వనభోజన కార్యక్రమాన్ని ఆదివారము (24-11-2024) ఏర్పాటు చేయడమైనది అని కమిటీ సభ్యులు తెలిపారు.నంద్యాల పట్టణ ముందు మరియు నంద్యాల పరిసరప్రాంతాలలోని యాదవ సోదరులు ,సోదరీమణులు కుటుంబ సమేతంగా విచ్చేసి జయప్రదం చేయాలని నంద్యాల యాదవ కార్తీక వనభోజన కమిటీ ద్వారా తెలియజేస్తున్నాము. ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పూజా కార్యక్రమాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పోటీలు నిర్వహించడం జరుగుతుంది కావున యాదవ పెద్దలు ,పిల్లలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని నంద్యాల యాదవ కార్తీక కమిటీ ద్వారా తెలియజేస్తున్నాము.



## ఆత్మకూరులో రెచ్చిపోతున్న సెల్ ఫోన్ దొంగలు,




**ఆత్మకూరు నవంబర్ 20 పల్లె వెలుగు న్యూస్** ఆత్మకూరు పట్టణంతో పాటు పరిసరాల ప్రాంతంలో సెల్ ఫోన్.దొంగలురెచ్చిపోతున్నారు, ప్రత్యేకంగా ఓ వ్యక్తిని టార్గెట్ చేసి మాటు వేసి సెల్ ఫోన్లు దొంగలిస్తున్నారు, బైక్ పై వెళుతూ కిందపడుతున్నట్లుగా ఏదో సోస వచ్చి కింద పడినట్లుగా నటిస్తూ రద్దీగా ఉన్న సమయంలో సాయం చేసేందుకు వచ్చిన వ్యక్తుల నుంచి ఆర్టీసీ బస్సు ఇతర వాహనాలు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు సాయం చేస్తున్నట్లు నటిస్తూ వారికి తెలియకుండా వారి నుంచి సెల్ ఫోన్లు మాయం చేస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి, ఇదిలా ఉంటే పట్టణంలోని గౌడ్ సెంటర్ లో ఇద్దరు బైక్ పై వెళుతూ కిందపడుతున్నట్లుగా ఓవ్యక్తి నటించాడు, పక్కనే వెళ్తున్న మరో వ్యక్తి సాయం చేసేందుకు వెళ్లిన సమయంలో అతని వద్ద నుంచి సెల్ ఫోన్ కొట్టేశాడు, ఇది తెలియక వెళ్లిన వ్యక్తి కొద్దిసేపటికి సెల్ ఫోన్ లేకపోవడంతో లబోదిబో మంటూ పోలీసులను ఆశ్రయించిన సంఘటన చోటుచేసుకుంది, ఇద్దరు దొంగలు సెల్ ఫోన్ దొంగలించారని కాసేపటి తర్వాత తీసుకున్న వ్యక్తి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిసి ఫుటేజీలు చెక్ చేశారు, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పుట్టే జీల ఆధారంగా పోలీసులు దొంగలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు, ఏది ఏమైనా పట్టణంలో సెల్ ఫోన్ లతో పాటు చైన్ స్నాకర్లు ఆగడాలు మితిమీరడంతో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు,,

## తప్పిపోయిన ఇద్దరి పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీస్



**కర్నూల్ బ్యూరో . నవంబర్ 20 . పల్లె వెలుగు న్యూస్** జోహాపురం గ్రామంలో బుధవారం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న శ్రీరాముల వారి విగ్రహ ఆవిష్కరణ ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో జోహాపురం గ్రామానికి చెందిన ఒక బాబు , ఒక పాప తప్పిపోవడం జరిగింది.ఆ పిల్లల తల్లిదండ్రులు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ దృష్టికి తీసుకొని రాగా, డ్యూటీలో ఉన్న ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రఫీ వారిని గుర్తించి అనంతరం విచారించి ఆ పాప , బాబును వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.హెడ్ కానిస్టేబుల్ ను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ అభినందిం చారు.అనంతరం ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. తల్లిదండ్రులకు పాపను, బాబును అప్పగించిన ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రఫీని పలువురు అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీసీఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**చెన్నూరు,. పల్లె వెలుగు న్యూస్** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించాలని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి కోరారు. బుధవారం కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి సీసీఐ ఆధ్వర్యంలో చెన్నూరు కాటన్ కంపెనీలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని సీసీఐ కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను పొందాలన్నారు. రైతులను దళారులను ఆశ్రయించి వారి చేతుల్లో మోసపోవద్దన్నారు. అయితే రైతులు ప్రభుత్వం ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తినే కొనుగోలు చేస్తుందని, దీంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి ఎకరానికి 16 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి రామానుజం, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలను బలోపేతం చేయాలి

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సహకార సంఘాలను బలోపేతం చేసుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి అన్నారు. 71 అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా మోర్ల లక్ష్మణ్ అధ్యక్షతన మండలంలోని సుద్దాల గ్రామంలో శ్రీబాలాజీ పరస్పర సహాయక సహకార పొదుపు సం ఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సహకార సంఘాలు పరస్పరం సహకరించుకుని సమన్వయంగా ప్రగతిపథంలో ముందుకు నడవాలన్నారు. జిల్లా సహకార సంఘం అధికారి సంజీవ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చల్లం రాంరెడ్డి, లక్ష్మణ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# సరిహద్దు గ్రామాల్లో 'మహా' ఎన్నికల సందడి

**మంచిర్యాల/ఆసిఫాబాద్/కెరమేరి,పల్లె వెలుగు న్యూస్** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాకు సరిహద్దున ఉండడం, అక్కడి ప్రజలు ఇక్కడ సత్సంబంధాలతో ఉన్నాయి. మహా రాష్ట్రకు చెందిన పలువురు కూలీలు తెలంగాణ సరిహద్దు గ్రామాల్లో ఉపాధికి వస్తారు. దీంతో ఇక్కడి గ్రామాలు సందడిగా మారాయి. అంతే కాకుండా కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాకు సంబంధించి 12 గ్రామాల్లో ఓటర్లు ఉన్నారు. ఈ నెల 18తో ఎన్నికల ప్రచారం ముగియగా 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికలు నిర్వహించారు. మావోయిస్టు ప్రాబల్య, సమస్యాత్మక కేంద్రాల్లో మధ్యా హ్నం 3 గంటల వరకే పోలింగ్ ముగించాల్సి ఉండగా, క్యూలో ఓటర్లు ఉండటంతో సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది.

**బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ**

మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. మహాఘడ్ బంధన్ (బీజేపీ కూటమి), ఇండియా ఘడ్ బంధన్ (ఇండియా కూటమి) మధ్య పోటీ హెూరాహెూరీగా ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ఓటర్లు కాంగ్రెస్ కూటమి వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అలాగే పట్టణాలు, ఇతర ప్రాంతాల్లో బీజేపీ కూటమికి కలిసి వస్తుందనే ప్రచారం సాగుతోంది. సిట్టింగ్ సీఎం ఎక్నాథ్ షిండే (బీజేపీ కూట మి) పథకం లాడ్లీ బహెన్ కింద మహిళలకు నెలకు రూ.1500 నాలుగు నెలలుగా అమలు చేస్తున్నారు. ఈ పథకం ఎన్నికల్లో లబ్ధి చేకూర్చిందనే అభిప్రాయాలు విని పిస్తున్నాయి. మహారాష్ట్రలో రెండు ప్రాంతీయ పార్టీలైన శివ్‌సేన, రాష్ట్రవాది పార్టీలు రెండు వర్గాలుగా చీలిపో యాయి. శివ్‌సేన అగ్రనేతలైన ఏక్నాథ్ షిండే బీజేపీ కూటమిలో ఉండగా ఉద్ధవ్ ఠాక్రే ఇండియా కూటమికి మద్దతు తెలిపారు. మరో ప్రాంతీయ పార్టీ రాష్ట్రవాది పార్టీ నేతలు అజిత్‌పవార్, శరత్ పవార్ సోదరులు రెండు వర్గాలుగా చీలిపోయి, రెండు కూటములకు ఒక్కొ క్కరు మద్దతు ప్రకటించారు. అజిత్ పవార్ బీజేపే వైపు, శరత్ పవార్ కాంగ్రెస్ వైపు నిలబడ్డారు.

**అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద బందోబస్తు....**

మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో కోటపల్లి మండలం రాపన్‌పల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద రామగుండం కమిషనరేట్ పరిధి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. చెక్‌పోస్టులో ఇద్దరు ఎస్సైలతోపాటు సిబ్బందిని కేటాయించారు. రెండు రాష్ట్రాలను కలిపే ప్రాణహిత నది వంతెనపై నుంచి మహారాష్ట్రకు వెళ్లే వాహనాలను కొద్ది రోజులుగా తనిఖీ చేస్తున్నారు. సీపీ శ్రీనివాస్, మచిర్యాల డీసీపీ భాస్కర్ తరుచుగా చెక్‌పోస్టును సందర్శిస్తూ అక్కడి సిబ్బందిని అప్రమత్తం చేశారు. అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర ఓటర్లను ప్రలోభ పరిచే వస్తువులపై నిఘా పెంచారు. ఇప్పటి వరకు సుమారు రూ.5 లక్షల విలువైన మద్యం పట్టుబడింది.



**సరిహద్దు గ్రామాల్లో ప్రశాంతంగా పోలింగ్**

తెలంగాణ– మహారాష్ట్ర సరిహద్దులోని వివాదాస్పద గ్రామాల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని 12 గ్రామాలు మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా రాజురా నియోజకవర్గం జివితి తాలుకా పరిధిలోకి వస్తాయి. ఈ గ్రామాల ప్రజలు తెలంగాణ, మహారాష్ట్ర రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు కలిగి ఉన్నారు. కెరమెరి మండలంలోని పరందోళి, అంతాపూర్, మహారాజ్‌గూడ, శంకర్‌లొద్ది, ముక్దంగూడ, లెండిగూడ, గౌరి, పద్మావతి, ఈసాపూర్, ఇందిరానగర్, బోలాపటార్ గ్రామాల్లో మొత్తం 3034 మంది ఓటర్లు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతేడాది నవంబరు 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికలతోపాటు మహారాష్ట్రలో ఏప్రిల్ 19న జరిగిన పార్ల మెంట్ ఎన్నికల్లో, ఆ తరువాత మే 13న తెలంగాణలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తాజాగా బుధవారం జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆయాగ్రామాల ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతిసారి రెండు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో ఓటువేసి ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటున్నారు.

**ఓటు వేసిన 1650 మంది** మహారాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో జిల్లాపరిధిలోని పరం దోళి, అంతాపూర్ గ్రామాల్లో పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరందోళిలో 1422 మంది ఓటర్లకు గాను 735మంది, అంతాపూర్ పోలింగ్ కేంద్రాల్లో 1612 మంది ఓటర్లకు గాను 915మంది ఓటర్లు మొత్తం 1650 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 70 శాతం ఓటింగ్ నమోదైంది. చలితీవ్రత కారణంగా ఉద యం మందకొడిగా సాగిన పోలింగ్, ఆ తరువాత పోలింగ్ కేంద్రాలకు ఓటు వేసేందుకు ఓటర్లు పెద్దఎత్తున తరలివచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారులుతీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మహారాష్ట్ర ప్రభుత్వం పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలను ఏర్పాటు చేశారు.

# ఆసుపత్రి శంకుస్థాపనను విజయవంతం చేయాలి

**మంచిర్యాల అర్బన్, పల్లె వెలుగు న్యూస్** జిల్లా కేంద్రంలోని ఐబీ ప్రాంతంలో గురువారం సూపర్ స్పెషాలిటీ, మాతా శిశు ఆసుపత్రి భవన సముదాయ నిర్మాణానికి చేపట్టే శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. బుధవారం ఆసుపత్రి శంకుస్థాపన చేసే ప్రాంతంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. 650 పడకల ఆసుపత్రిగా నిర్మాణమవుతున్న ఆసుపత్రిని రానున్న రోజుల్లో 1200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని, 21 ఏప్రిల్ 2027 వరకు నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ఉత్తర తెలంగాణకే ఈ ఆసుపత్రి తలమానికంగా నిలవనుందన్నారు.

ఆసుపత్రి నిర్మాణానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్కలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేకనే బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ తనపై విమర్శలు చేస్తున్నారన్నారు. రఘునాథ్‌రావు హద్దు దాటి విమర్శలు చేస్తున్నారని, ఆయన అదుపులో ఆయన ఉంటే మంచిదన్నారు. తనపై విమర్శలు చేసే ముందు మోదీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయో చెప్పాలంటూ ప్రశ్నించారు. ఎవరెన్ని విమర్శలు చేసినా పట్టించుకోనని, తాను ఓ విజన్‌తో పనిచేసే వ్యక్తినని, నియోజకవర్గాన్ని విద్య, వైద్య సేవలకు హబ్‌గా మారుస్తానన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, నాయకులు రామగిరి బానేష్, తదితరులు పాల్గొన్నారు.



# అమెరికా అంటే డాలర్లే కాదు, పుస్తకాలు కూడా!

ప్రతి సంవత్సరమూ నవంబర్‌లో తెలుగు రాష్ట్రాలలో గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయి. ఇందులో భాగంగా పుస్తకాలతో సంబంధం లేని కార్యక్రమాలను మాత్రమే నిర్వహిస్తున్నారు. ముగ్గుల పోటీలు, క్విజ్, డ్రాయింగ్ పోటీలు, కవి సమ్మేళనాలు, అష్టావధానాలు, సన్మానసత్కార సభలు వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. వాస్తవానికి ఈ వారం రోజులైనా పుస్తకం విలువ తెలియజేసే కార్యక్రమాలు జరిగితే బాగుంటుంది. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల ప్రదర్శన జరగాలి. గ్రంథాలయ పుస్తకాలను కొత్తతరానికి పరిచయం చేసే విధంగా స్కూల్ పిల్లలను, కాలేజీ యువకులను గ్రంథాలయాలకు రప్పించాలి. పిల్లల పుస్తకాలను పిల్లలకు చూపించాలి. కానీ ఇవేమీ జరగటం లేదు.

ప్రతి సంవత్సరం గ్రంథాలయాలలో వేసవి శిబిరాలు జరుగుతున్నాయి. అక్కడ కూడా పుస్తకాలకు సంబంధించిన కార్యక్రమాలు మినహాయించి మిగిలిన అన్ని రకాల విద్యలు నేర్పిస్తున్నారు. గ్రంథాలయాలలో ప్రతి ఆదివారం 'వీ లవ్ రీడింగ్' ప్రోగ్రామ్ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నిజానికి పిల్లల చేత పుస్తకాలు చదివించడం పుస్తకాలకు సంబంధించిన పోటీలు నిర్వహించడం చేయాలి కానీ మొక్కుబడిగా ఫోటోలు తీసి పంపిస్తున్నారు. నిజానికి పాఠశాలల్లో కూడా ఈ వారోత్సవాలు నిర్వహిస్తే ఎంతో బాగుంటుంది. కానీ చెప్పేదేముంది, పాఠశాలల్లో జరగాల్సిన కార్యక్రమాలే జరపలేకపోతున్నారు, ఇక ఈ గ్రంథాలయ వారోత్సవాలను వారెందుకు పట్టించుకుంటారు.

మేము 'మరో గ్రంథాలయ ఉద్యమం' మొదలుపెట్టినప్పటి నుంచి రాష్ట్ర గ్రంథాలయశాఖ డైరెక్టర్ నుంచి జిల్లా గ్రంథాలయ అధికారుల వరకు అందరినీ కలిశాం. పాఠశాలలను గ్రంథాలయాలకు అనుసంధానం చేసి పిల్లలను పుస్తకాల వైపు ఎలా ఆకర్షించాలో వివరంగా తెలిపే మెమొరాండంను ఆయా అధికారులకు ఇచ్చాం. కానీ దానికి ఎలాంటి ప్రతిస్పందనా లేదు. స్థానిక గ్రంథాలయ ఉద్యోగులు పాఠకులకు సంబంధించిన ఎలాంటి కార్యక్రమాలను చేపట్టకపోగా ప్రభుత్వం నిర్ణయించిన కార్యక్రమాలను కూడా తూతూ మంత్రంగా చేస్తున్నారు.

రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు భాషాపరంగానూ పుస్తక పఠనపరంగానూ మన స్థాయి అంతకంతకూ దిగజారిపోతున్నా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు. పై అధికారుల నుంచి జిల్లా




గ్రంథాలయ అధికారుల వరకు అవినీతి ఊబిలో కూరుకుపోయారు. గ్రంథాలయాలను కూడా ఆదాయ మార్గాలుగా చేసుకుని చందాలు పోగు చేసుకుంటున్నారు. ఉద్యోగాన్ని నిమిత్తమాత్రంగా మాత్రమే చేస్తున్నారు. గ్రంథాలయ ఉద్యోగ విలువలను పూర్తిగా మర్చిపోయారు. అన్ని శాఖల్లాగే ఈ శాఖలో కూడా అవినీతి పేరుకుపోయింది. ప్రభుత్వాలకు పట్టించుకునే అవసరం ఎలాగూ లేదు. పోనీ మేధావులు, విద్యావంతులు, భాషాభిమానులు కూడా గ్రంథాలయాల ఊసే పట్టించుకోవడం లేదు.

మనం మన పిల్లలు బాగా చదువుకుని అమెరికాకు వెళ్ళి డాలర్లు సంపాదించుకోవాలని కలలు కంటున్నాము. కానీ అదే అమెరికాలో ప్రభుత్వం గ్రంథాలయాలకు ఎంతో గొప్ప ప్రాధాన్యతను ఇస్తుంది. ప్రభుత్వ నిధులతోపాటు, ప్రజల నుంచి కూడా వచ్చే విరాళాలతో ఎంతో అద్భుతంగా అమెరికాలోని గ్రంథాలయాలు పని చేస్తున్నాయి. అక్కడ పిల్లల కోసం అనేక రకాల కార్యక్రమాలు జరుగుతున్నాయి. తల్లిదండ్రులు రకరకాల పిల్లల పుస్తకాలను ఇంటికి తీసుకువెళ్ళి పిల్లలకు చదివి వినిపిస్తున్నారు. పుస్తకాల షాపులలో స్టోరీ టెల్లింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. పాఠశాలల్లోనూ పిల్లలకు పుస్తకాలు చదివించే అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. పిల్లలు తప్పనిసరిగా పుస్తకాలు చదివి వాటిని గురించి థీసిస్ రాయాలి. మనం అమెరికా దేశాన్ని డబ్బు సంపాయించడానికి ఒక ఆదర్శంగా మాత్రమే చూస్తున్నాం. కానీ విజ్ఞానాభివృద్ధి కోసం అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను ఇసుమంతైనా ఆదర్శంగా తీసుకోలేకపోతున్నాము.

అమెరికాలో ఉండే వివిధ తెలుగు సంస్థలు పలు తెలుగు భాషా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. కానీ అవి కూడా అమెరికాలోని పుస్తక పఠన సంస్కృతిని ఆంధ్రా తెలంగాణ ప్రాంతాలకు తెచ్చేందుకు ఏమీ చెయ్యలేకపోతున్నాయి. అమెరికా దాకా అక్కర్లేదు. కనీసం మన దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, కర్ణాటకలనైనా ఆదర్శంగా తీసుకుని గ్రంథాలయాల గురించి మనం పట్టించుకోవాల్సిన అవసరముంది. లేదంటే మన పిల్లలు సెల్‌ఫోన్, సోషల్ మీడియా, డ్రగ్స్ దుష్ప్రభావాలకు బలవుతూనే ఉంటారు.